ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 03, నవంబర్ 2022 16 పేజీలు



## చటాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి
-న్యాయమూర్తి దీప

16లో...



# పత్తి కొనుగోళ్లలో.. దళారులదే రాజ్యం

2లో...



- దుమ్ముగూడెంలో మార్కెట్ యార్డ్ లేక భారీగా నష్టపోతున్న పత్తి రైతులు
- దళారుల దోపిడీకి గురవుతున్న ఆదివాసీ రైతాంగం
- లక్షల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి
- పత్తి కొనుగోలు కేంద్రం లేకపోవడంతో నష్టపోతున్న రైతాంగం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : పత్తి రైతుల శ్రమను దళారులు దోపిడీ చేస్తున్నారు. మండలంలోని సుమారు 25వేల ఎకరాల్లో పత్తిపంటను సాగు చేస్తున్నారు. ఇక్కడ పత్తి మార్కెడ్ యార్డ్ లేకపోవడంతో దళారులే రాజ్యాన్ని ఏలుతున్నారు.



2లో...

# ఇదే అదును

## కమ్యూనిస్టులకు ఇది కలిసొచ్చే కాలం

- -మునుగోడులో టీఆర్ఎస్ గెలుపు ఖాయం
- -ప్రజావ్యతిరేక విధానాలపై కేసీఆర్‌తోనైనా పోరాటం
- -వ్యవసాయ కార్మిక సంఘం మహా సభలను విజయవంతం చేయండి
- -సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

ఖమ్మం, ప్రభాతవార్త: ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడమే బీజేపీ ధ్యేయంగా పెట్టుకుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మునుగోడు ఎన్నికలను ఈ రకంగా ఉపయోగించుకోవాలని భావించిందన్నారు. నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలు ఉదంతం కూడా దీనిలో భాగమేనన్నారు. పార్టీ ఫిరాయింపులను సిపిఎం మొదటి నుంచి వ్యతిరేకిస్తోందన్నారు. గతంలో కేసీఆర్, వైఎస్ఆర్, చంద్రబాబు పార్టీ ఫిరాయింపులకు దిగినా అది రిటైల్ వ్యవహారంగా సాగిందని, బీజేపీ గంపగుత్తుగా





2లో...

# ఎదగనిద్దాం.. బతకనిద్దాం

- -శిశువును గర్భంలోనే తుంచరాదు
- -ప్రపంచాన్ని చూడనివ్వండి
- -జిల్లా ప్రిన్సిపల్ జడ్జి టి.శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ గౌతమ్
- -భ్రూణ హత్యలపై అవగాహన

వైద్యవిభాగం ఖమ్మం, నవంబర్ 2 ప్రభాతవార్త: సమాజంలోని ప్రతి ఒక్కరూ మహిళల పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు వెళ్లాలని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి టి.శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ గౌతమ్‌లు అన్నారు. బుధవారం జరిగిన భ్రూణ హత్యలపై రూపొందించిన అవగాహన బ్యానర్లు చేత బూని వారు పలు సూచనలు



## ప్రజలు ప్రాణాంతక వ్యాధుల భారిన పడకుండా వ్యాక్సినేషన్ చేయించాలి

-ముఖ్యంగా 5 నుండి 10వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థికి తప్పని సరిగా వ్యాక్సిన్ ఇవ్వాలి

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

16లో...

# ఖాళీ జాగాలపై సర్పంచ్ కన్ను

- అక్రమంగా ఇంటి నంబర్లు
- రాత్రికి రాత్రే అక్రమంగా రేకుల షెడ్డు
- చేతివాటం ప్రదర్శిస్తున్న సర్పంచ్, సెక్రటరీలు
- భారీ ముడుపులతో నంబర్లు కేటాయించిన అధికారులు
- గ్రామసభలో సర్పంచ్‌ను నిలదీసిన గ్రామస్తులు
- పంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామస్తుల ధర్నా

6లో...




# ఏజెన్సీలో బహుళ జాతి కంపెనీలను వ్యతిరేకించండి

-రైతాంగానికి రావలసిన నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలి

-మావోయిస్టుల పేరిట లేఖ విడుదల 16లో..

# అనుమతులు లేకుండా అక్రమ వెంచర్

- వ్యవసాయ భూములను ప్లాట్లు చేసిన వైనం
- సగం ప్లాట్లు అమ్మిన తర్వాత అనుమతులు
- ఎస్ఆర్ ఎస్పీ కాల్వను దారి మళ్ళించిన నిర్వాహకులు



8లో...

# పత్తి కొనుగోళ్ళల్లో 'దళారులదే రాజ్యం '

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన రైతాంగం ఆర్థికంగా తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారు. పత్తి పంట పండి కోతకు వస్తున్న ఈ సమయంలో అనేక మంది దళారీ వ్యాపారస్తులు గిరిజన గూడెలలో తమ ఏజెంట్లను పెట్టి తక్కువరేటుకు పత్తి కొనుగోలు చేయుటకు ఇప్పటికే వ్యూహాలను రచించి రైతులకు మాయమాటలు చెప్పి దోపిడికి సన్నద్ధం అవుతున్నారు. దుమ్ముగూడెం మండలంలోని వేల ఎకరాల్లో పత్తిపంటను సాగుచేస్తున్న రైతులకు సమీపంలోని మార్కెట్ యార్డ్ లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో దళారులకు తాము పండించిన పత్తిపంటకు అమ్ముకునే దుస్థితి ఏర్పడింది. భద్రాచలంలోని మార్కెట్ యార్డ్ ఉన్నప్పటికి అంతదూరం తరలించేందుకు దుమ్ముగూడెం మండల రైతులు ఇష్టపడకపోవడంతో దళారులను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడింది. మండలంలోని ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేస్తున్న పత్తిపంటను అమ్ముకునేందుకు దుమ్ముగూడెంలో మార్కెడ్‌ను నిర్మించాలని గత కొన్ని సంవత్సరాలుగా రైతులు మార్కెటింగ్ అధికారులకు విన్నపాలు విన్నవించుకున్నా అవి బుట్టదాఖలే అయ్యాయి.

**-ప్రభుత్వ ఆదాయానికి గండి**

దుమ్ముగూడెం మండలంలో రైతులు పండించే పత్తిపంటను దళారులు తక్కువరేటుకు కొనుగోలు చేసి పత్తిని లారీల ద్వారా వివిధ రాష్ట్రాలకు తరలించడంతో తెలంగాణ రాష్ట్రానికి ఎటువంటి చెస్ చెల్లించకుండానే రాష్ట్రాలు దాటిపోతున్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. అలాగే స్థానిక రైతులకు కూడా ఆర్థికంగా నష్టం వాటిల్లుతుంది. పత్తిని ఇతర రాష్ట్రాల వద్ద పత్తిమిల్లులకు తరలించేందుకు అవసరమయ్యే రవాణా చార్జీలను కూడా రైతుల నెత్తిమీదే దళారులు వేసి కుచ్చుటోపీ పెడుతున్నారు.

**-మార్కెడ్ యార్డ్ నిర్మిస్తే ఎంతో ప్రయోజనం**

మండలంలోని రెండవ అత్తిపెద్ద పంట అయిన పత్తిపంట విస్తీర్ణం సుమారు 25వేల ఎకరాలు దాటింది. ఈ పత్తిపంట పండే సమయం ఆసన్నమవ్వడంతో మార్కెడ్‌యార్డ్‌ను దుమ్ముగూడెం మండలంలోని ప్రభుత్వం నిర్మిస్తే రైతులకు మద్దతు దరతో పాటు ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు కూడా కలిసి వచ్చే అవకాశం ఉంది. క్వింటా పత్తికి సుమారు రూ.400లు ఆదాయం మిగులుతుంది. అంతేకాకుండా ప్రభుత్వం మద్దతు ధర కూడా రైతులకు నేరుగా అందుతుంది. మార్కెడ్ యార్డ్ లేకపోవడంతో దళారులను నమ్మి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు.

**-దళారుల మోసాలెన్నో ..**

పత్తి పంట పండే సమయంలో దుమ్ముగూడెం మండలంలోని అనేక గ్రామాలలో దళారులు సంచరించి రైతులను వివిధ రూపాలలో మోసం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే చాలా తక్కువ మొత్తంలో పత్తిని కొనుగోలు చేసి రైతులను మోసం చేస్తున్నారు. అదీ కాకుండా పత్తిని కాటా వేసే సమయంలో తూకాలలో కూడా మోసాలకు పాల్పడుతూ రైతుల శ్రమను దోపిడీ చేస్తున్నారు. పత్తి తేమగా ఉందని, నలుపు దనం వచ్చిందని, మిల్లుల వద్ద కోత విధించారని, వివిద సాకులతో రైతులకు చెల్లించే డబ్బులను దిగకోస్తున్నారు. వీరి మోసాలకు అడ్డు అదుపులేకుండా పోయింది.

**-మార్కెట్ సబ్‌యార్డ్ అయినా ఏర్పాటు చేయాలి**

పత్తిపండించే రైతులకు సౌకర్యంగా తాము పండించిన పంటను అమ్ముకునేందుకు దుమ్ముగూడెం మండలంలోని మార్కెట్ సబ్‌యార్డ్‌నైనా ప్రభుత్వం నిర్మించాలని అనేక మంది పత్తి రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. కొత్తగూడెం కేంద్రంగా సుజాతనగర్, ఏన్కూరు, జూలూరుపాడు, తదితర సబ్‌యార్డ్‌లను నిర్మించినట్లే భద్రాచలం కేంద్రంగా దుమ్ముగూడెంలో కూడా సబ్‌యార్డ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే రైతుల యొక్క శ్రమకు ఫలితంగా కోట్లాదిరూపాయలు రైతులకు మిగిలే అవకాశాలు ఉన్నాయి. లేనిపక్షంలో రైతులకు వచ్చే ఆదాయం దళారుల దోపిడీకి గురయ్యే ప్రమాదాలు ఉన్నాయి.

**-మంత్రి గారూ, కలెక్టర్ గారూ .. స్పందించండి**

దుమ్ముగూడెం మండలంలోని పత్తి వ్యవసాయ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా మంత్రి అజయ్‌కుమార్, జిల్లా కలెక్టర్ అనుదీప్‌లు జోక్యం చేసుకుని దుమ్ముగూడెం మండలంలో పత్తికొనుగోలుకు సబ్‌మార్కెట్ యార్డ్‌ను నిర్మించాలని పలువురు రైతాంగం కోరుకుంటున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పత్తిపంటకు ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర రైతులకు నేరుగా అందాలంటే దుమ్ముగూడెం మండలంలోని మార్కెట్ యార్డ్‌ను నిర్మించాలని, రైతులు తాము పండించిన పంటను అమ్ముకునేందుకు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని రైతులు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

# ఇదే అదును

(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్యేల కొనుగోలుకు పూనుకుంటోం దన్నారు. మతతత్వ బీజేపీకి గుణపాఠం చెప్పాలనే మునుగోడులో టీఆర్‌ఎస్‌కు మద్దతు ఇచ్చామన్నారు. అంతమాత్రాన ప్రజావ్యతిరేక విధానాలపై కేసీఆర్‌తోనైనా రాజీపడేది లేదన్నారు. రాజకీయంగా కమ్యూనిస్టులకు అనుకూల వాతావరణం ఉందన్నారు. డిసెంబర్ 5,6,7 తేదీల్లో ఖమ్మంలో జరిగే ఆలిండియా వ్యవసయా కార్మిక సంఘం మహాసభలను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. 5వ తేదీన నిర్వహించే బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సభకు పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన పార్టీ జిల్లా విస్తృత సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. బీజేపీ పాలనలో జీడీపీ, విదేశీ మాదక ద్రవ్య బిల్లులు పడిపోయాయని తెలిపారు. గవర్నర్, ఇతర రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించుకొని రాష్ట్రాల హక్కులను హరించివేస్తుందన్నారు. బ్లాక్‌మనీ వెలికితీత పేరుతో పెద్ద నోట్లు రద్దు చేసిన కేంద్రం ఒక్క పైసాగ వెలికితీయకపోగా దేశాన్ని మరింత ఆగాధంలోకి నెట్టిందన్నారు. రైతులను లక్షాదికారులను చేస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. వామపక్షాల పొత్తుతో టీఆర్‌ఎస్‌కు విజయవకాశాలు మెరుగుపడ్డాయన్నారు. ప్రాంతీయ పార్టీలకు ఒక స్పష్టమైన విధానం ఉండదన్నారు. అవసరానికి అనుగుణంగా వ్యవహరిస్తాయని తెలిపారు. గత మూడేళ్ళుగా బీజేపీకి అనుకూలంగా వ్యవహరించిన టీఆర్ఎస్ గత ఏడాదిగా బీజేపీ నుంచి ప్రతికూలత ఎదురవుతుండంటంతో మతోన్మాద వ్యతిరేక శక్తులను దగ్గరకు తీస్తోందన్నారు. దీనిలో భాగంగానే మునుగోడు ఉప ఎన్నికలో కమ్యూనిస్టులతో పొత్తుకు ముందుకొచ్చిందన్నారు. గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని రాష్ట్రాల అధికారాలను కాలరాసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లోనూ కమ్యూనిస్టు దేశమైన చైనా కరెన్సీ యువాన్ పుంజుకుంటోందన్నారు. బ్రెజిల్లోనూ పెట్టుబడిదారీ ప్రభుత్వం కూలిపోయి లూలా నాయకత్వంలో కమ్యూనిస్టు సర్కార్ అధికారంలోకి వచ్చిందన్నారు. హిందూతత్వ-కార్పొరేట్లకు అనుకూల విధానాలు అనుసరిస్తూ బీజేపీని గద్దెదించేందుకు ఖమ్మంలో డిసెంబర్‌లో నిర్వహించే వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు ఓ వేదిక కావాలని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యాదర్శి వెంకట్ పిలుపునిచ్చారు. గతంలో జిల్లాలో జరిగిన కూలీ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ మహాసభలు విజయంతానికి చేయాల్సిన కృషిని పార్టీ శ్రేణులకు ఉద్బోధించారు. కరపత్రాలు, పోస్టర్లు, వాల్ రైటింగ్, సోషల్ మీడియా, ఇంటింటి ప్రచారం తదితర కార్యక్రమాతో మహాసభలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. నవంబర్ 25-30 వరకు ప్రభాతభేరి, డిసెంబర్ 1న ముగ్గులు వేయాలన్నారు. మహాసభ విజయవంతానికి పార్టీ శ్రేణులు తగు సూచనలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ వివరించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు బత్తుల హైమావతి, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, బండి రమేష్, బొంతు రాంబాబు, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, చింతలచెరువు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎదగనిద్దాం.. బతకనిద్దాం

(మొదటి పేజీ తరువాయి..)

చేశారు. ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు భ్రూణ హత్యల పట్ల అవగాహన పెంపొందించు కోవాలని, వాటిని ప్రోత్సహించవద్దని హితవు పలికారు. ఏది ఆశించవద్దని, అది దహించివేస్తుందని, ఆడపిల్లలను ఎదగనిద్దాం, బ్రతకనిద్దాం స్ఫూర్తితో ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన ఆవశ్యకతను వివరించారు. పొరుగు వారి నుంచి మంచిని ఆశించాలే తప్ప చెడును స్వాగతించటం వల్ల అది కొన్ని సందర్భాల్లో దహించివేస్తుందని పేర్కొన్నారు. వివాహాలు స్వరంలో జరుగుతాయని, వరకట్న అగ్గితో ఆడవారిని దహించవద్దని, భ్రూణ హత్యలు ఒక నేరం- చేయకండి అని అన్నారు. వరకట్నం, భ్రూణ హత్యలపై రూపొందించిన బ్యానర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పొరుగు వారి నుండి ఏది ఆశించవద్దని, అది నిన్ను దహించివేస్తుందని అన్నారు. వరకట్నం ఇవ్వడం, తీసుకోవడం చేయకూడదని వారు తెలిపారు. శిశువును గర్భంలోనే తుంచవద్దని, ప్రపంచాన్ని చూడనివ్వాలని, భ్రూణ హత్యలు ఆపాలన్నారు. గ్రామ, మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆడపిల్లలను కాపాడాలని కోరుతూ ప్రజలకు అవగాహన కల్పించాలని వారు అన్నారు ప్రజల్లో అవగాహన కలిగి, చైతన్యం కొరకు బ్యానర్లను కలెక్టరేట్, జిల్లా కార్యాలయాల్లో ప్రదర్శించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్, ఆర్అండ్‌బి ఇఇ శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ అక్రిడేషన్ కార్డులను తక్షణమే మంజూరు చేయాలి

**టీయూడబ్ల్యూఎఫ్(టీజెఎఫ్) ఆధ్వర్యంలో**

**కలెక్టర్‌కు వినతి**

**ఖమ్మం ప్రభాతవార్త :**

రెండో విడత అక్రిడేషన్ కమిటీ మీటింగ్‌లో అప్రూవల్ అయిన జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని టీయూడబ్ల్యూఎఫ్(టీజెఎఫ్) అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ కోరారు. ఈ మేరకు బుధవారం టీయూడబ్ల్యూఎఫ్(టీజెఎఫ్) ఆధ్వర్యంలో కలెక్టర్‌ను ఆయన ఛాంబర్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇండిపెండెంట్ జర్నలిస్టు, కేబుల్ ఛానల్‌లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. తక్షణమే ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్‌కార్డులను ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చినట్టు యూనియన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సాంబశివరావు, రామకృష్ణ, శెట్టి రజనీకాంత్, రామిశెట్టి విజేత, కేవి, అమరవరపు కోటేశ్వర్‌రావు, జానీపాషా, శ్రీను, మోహన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సదరం క్యాంపు

# సేవలు మెరుగుపర్చాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక**

**మహబూబాబాద్, ప్రభాతవార్త**

దివ్యాంగులు ఇబ్బందులు పడకుండా సదరం క్యాంపుల సేవలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ చాంబర్‌లో సదరం క్యాంపుల నిర్వహణపై వైద్యులతో, అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సదరం క్యాంపులు ఇకపై ప్రణాళికా బద్దంగా జరగాలన్నారు. సేవలను మరింత విస్తృతపరిచి మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటూ ప్రతి స్లాటును నమోదు చేయాలన్నారు. మీసేవా కేంద్రాలకు వచ్చే ధరఖాస్తులను దృష్టిలో పెట్టుకొని అధికారులు సదరం సేవలు సులభతరం చేయాలన్నారు. గతంలో మంజూరు చేసిన సదరం ధ్రువీకరణ పత్రాల రెన్యువల్ వేగవంతం చేయాలన్నారు. దివ్యాంగులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, ప్రభుత్వాసుపత్రి పర్యవేక్షకులు డా॥ వెంకటరాములు, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రామప్పలో పొంచి ఉన్న ప్రమాదం

**కట్టకు వెళ్లే మార్గంలో తెగిన రోడ్డు**

**మరమ్మతులు చేయకుంటే ప్రాణాలకు ముప్పు**

**వెంకటాపూర్, నవంబర్ 2, ప్రభాతవార్త :**

యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం నుండి రామప్ప సరస్సుకు వెళ్లే రోడ్డు రెండు చోట్ల ధ్వంసమై ప్రమాదభరితంగా మారింది. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయకుంటే ప్రమాదం జరిగి పర్యాటకుల ప్రాణాలకు ముప్పు తప్పదు. పాలంపేట ఆర్చ్ నుండి రామప్ప దేవాలయం, రామప్ప సరస్సుకు వెళ్లే రోడ్డు గత ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు కావస్తుంది. ప్రధాన రోడ్డుకిరువైపుల గ్రావెల్ పోసినప్పటికీ వర్షాలు కురిసినప్పుడు రామప్ప కట్టకు ఆనుకొని ఉన్న గుట్ట నుండి వచ్చే వరద నీరు రోడ్డు పై నుండి వెళ్లడంతో రోడ్డు ఒక ప్రక్కన ఉన్న సైడ్ బర్మ్‌తో పాటు బీటీ రోడ్డు కొంతమేరకు తెగిపోయింది. అలాగే కట్ట ఎక్కుతున్న క్రమంలో ఎడమ వైపు కూడా సైడ్ బర్మ్ సరిగా లేకపోవడంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది. నిత్యం వేలాది మంది వివిధ రకాల వాహనాలలో రామప్ప దేవాలయానికి వచ్చి రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని రామప్ప సరస్సు అందాలు చూసేందుకు కట్టపైకి వెళతారు. కట్టపైకి వెళ్లే చోట మూల మలుపు వద్ద రోడ్డు ధ్వంసం కావడం జరిగింది. వాహనచోదకులు ఏ మాత్రం అజాగ్రతగా ఉన్న వాహనాలు అదుపు తప్పి ప్రక్కనే ఉన్న రామప్ప ప్రధానకాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా రోడ్డును మరమ్మతు చేయాలని లేనట్లయితే ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొందని పలువురు పేర్కొంటున్నారు.

## దివ్యాంగుల హక్కులను కాపాడండి

అన్నపురెడ్డిపల్లి, నవంబరు 02, (ప్రభాతవార్త

దివ్యాంగుల స్వేచ్చకు, హక్కులకు భంగం కలిగించిన వారిని దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారంకఠినంగా శిక్షించాలని బుధవారం స్థానిక యస్.ఐ విజయ కు తెలంగాణా ప్రతిభా వంతుల సంఘం ( టి.వి.పి.యస్ )ఛైర్మన్ సతీష్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోనిబూర్గుడెం గ్రామానికి చెందిన దివ్యాంగుడు చందావత్ బాలాజీని అన్న, వదినలు అవమాన పరుస్తున్నారని, వృద్దురాలైనతన తల్లి పేరున ఉన్న భూములను, బాలాజీ పేరున ఉన్న భూములను ఈక్రమించుకోవాలని చూస్తున్నారని, ఇటీవలతమ సమస్యను జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకు వెళ్ళిన దగ్గరనుండి వేదింపులు ఎక్కువయ్యాయని, తనను, తన తల్లినిచంపాలని చూస్తున్నారని వారికి, వారి ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈయన వెంట జిల్లా కన్వీనర్ నాగేశ్వరరావు,నిర్మల్ గోవింద్, ఖాసిం తదితరులు ఉన్నారు.



## సాంప్రదాయ బద్దంగా సమాధుల పండుగ

కామేపల్లి, నవంబర్ 2 (ప్రభాతవార్త:

కామేపల్లిలో సమాధుల పండుగను క్రైస్తవ సోదరులు బుధవారం సాంప్రదాయబద్దంగా, అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు.ఆర్సీ ఎం చర్చిలో పండుగ ప్రాధాన్యతను కారేపల్లి విచారణ గురువులు కె.ప్రకాష్ క్రైస్తవ సోదరులకు వివరించారు.మృతి చెందిన చిలుముల బిక్షం (ప్రకాశం), మంగమ్మ దంపతుల ఆత్మ శాంతికై కుటుంబీకులతో కలిసి ప్రార్ధన నిర్వహించారు.అదే విధంగా ప్రతి సమాధి వద్దకు వెళ్ళి మృతి చెందిన వారి ఆత్మ శాంతికై కుటుంబీకులతో కలసి ప్రార్ధన నిర్వహించారు.క్యాండిల్స్ వెలిగించి ప్రార్ధనలు నిర్వహించారు.వారి జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.మృతుల కుటుంబ సభ్యుల మనోధైర్యం కొరకు కూడా ప్రార్ధన చేశారు.ఈ పండుగలో క్రైస్తవ సోదరులు శీలపాక వీరభద్రం, శీలపాక మహేష్, బుట్టి ప్రభాకర్, బుట్టి గోపి, మార్కపూడి రాంబాబు, చిలుముల శ్రీనివాస్,రమేష్,సర్వయ్య, రవితేజ తదితరులు పాల్గొన్నారు.తొలుత చిప్పలపల్లి కమలమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుటుంబీకులు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రార్ధన చేశారు.కమలమ్మ,వీరస్వామి దంపతుల ఆత్మ శాంతికై పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి రఘుపతి, చిప్పలపల్లి వెంకటేశ్వర్లు, చిలుముల శ్రీనివాస్, శీలపాక వినోద్, చిప్పలపల్లి ఉమా, ప్రియా, కీర్తి తదితరులు పాల్గొన్నారు. మార్కపూడి నాగలక్ష్మీ సమాధి వద్ద వారి కుటుంబ సభ్యులతో కలసి ప్రార్ధన చేయడం జరిగింది.



## భారత్‌జోడోయాత్రలో పాల్గొన్న తెల్లం నరేష్



దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :

హైద్రాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహూల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడోయాత్రలో జిల్లా కాంగ్రెస్ నాయకులు దుమ్ముగూడెం మండలానికి చెందిన తెల్లం నరేష్ బుధవారం పాల్గొన్నారు. ఏఐసీసీ ఎస్టీ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు డా.బెల్లయ్యనాయక్, ఏఐసీసీ ఎస్టీ, ఎస్సీ, ఓబీసీ సెల్స్ జాతీయ కో.ఆర్డినేటర్ కొప్పుల రాజుతో కలిసి భారత్‌జోడోయాత్రలో పాల్గొని పాదయాత్ర నిర్వహించారు. రాహూల్‌జోడోయాత్రతో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వలన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకోవడం ఖాయమని ఈ సందర్భంగా ప్రభాతవార్తతో ఆయన తెలిపారు. భారతజోడోయాత్రకు విశేష స్పందన లభిస్తుందని ఆయన అన్నారు.

## సీసీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన



బూర్గంపహాడ్ (ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలం ఇరవెండి పంచాయతీ పరిధిలో రూ.5లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రహదారి నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేసారు. బూర్గంపహాడ్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొర్సా లక్ష్మి, ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్ -డీఎస్పీ వెంకటేశ్వరరావు

కొత్తగూడెంక్రైం, (ప్రభాతవార్త ::

శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు కొత్తగూడెం డిఎస్పి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం ఇన్స్పెక్టర్ లావుడియా రాజు నేతృత్వంలో చుంచుపల్లి మండలం పరిధిలోని సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ధన్బాద్ పంచాయతీలో బుధవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం 4 గంటల నుంచే పోలీసు బలగాలను కాలనీలో మోహరించారు. ఇంటింటా సోదాలు నిర్వహించారు. దీంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. ద్విచక్రవాహన పత్రాలు, ఆధార్‌కార్డులు పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పి మాట్లాడారు. ప్రజల సంక్షేమం, రక్షణ కోసమే పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు సాగించే అవకాశం లేకుండా నిఘా ఏర్పాటు చేసి, చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 26 బైకులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు బత్తుల సత్యనారాయణ, ఎం.అబ్బయ్య, ఎస్సైలు ప్రవీణ్, తిరుపతి, ఖాన్, శ్రీనివాస్, ఏఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కానింగ్ పరీక్షలు నిర్వహించవద్దు

మరిపెడ, నవంబర్, 02, (ప్రభాతవార్త:



ఆర్ఎంపి, పిఎంపిలు స్కానింగ్ వైద్య పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని జిల్లా ఉపవైద్యారోగ్య శాఖాధికారిణి డా॥ ఉమాగౌరి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలో స్వామి నర్సింగ్ హోం, ఉమాశంకర్ క్లినిక్, స్నేహ పాలిక్లినిక్‌లలో పాత స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ వైద్యులైన లింగనిర్ధారణ వైద్య పరీక్షలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను ఎవరు ఉల్లంఘించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట ప్రాథమిక వైద్యాధికారి రవి, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆత్మహత్యకు పాల్పడిన బాలిక

పెనుబల్లి, నవంబర్ 02, (ప్రభాతవార్త



మైనర్ బాలిక ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి . పెనుబల్లి మండలానికి చెందిన బాలిక తన అమ్మమ్మ ఇంటికి వెళుతుండగా మార్గమద్యంలో పడి పోవడంతో స్థానికులు గమనించి సమాచారం కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. హుటాహుటీన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు వియం. బంజర్ ఎస్ఐ సూరజ్ విచారణ చేపట్టారు.

## అదనపు కట్నం కోసం భర్త వేధింపులు

పెనుబల్లి, నవంబర్ 02, (ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పెనుబల్లికి చెందిన అల్లాడి అనూష తనను భర్త అల్లాడి భాస్కర్ (అంజనాపురం గ్రామం, తిరువూరు) గత కొంత కాలంగా మానసికంగా, శారీరకంగా వేధిస్తూ అదనపు కట్నం తీసుకురమ్మని వేధిస్తున్నాడని, లేకుంటే చంపుతానని బెదిరిస్తున్నాడని బుధవారం వీయం. బంజర్ పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై సూరజ్ తెలిపారు.

## క్రాస్ రోడ్ వద్ద గంజాయి పట్టివేత

ఖమ్మం రూరల్,నవంబర్ 2 (ప్రభాతవార్త:



ఖమ్మం రూరల్ మండల పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు చాకచక్యంగా పట్టుకొని సీజ్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం దొంతుల సాయి రాఘవేంద్ర, పెద్దమొత్తం గోపి, నారపోగు కళ్యాణ్‌ల వద్ద నుంచి సుమారు 475 గ్రామాల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

## రేషన్ బియ్యం స్వాదీనం



కారేపల్లి, నవంబర్ 2, (ప్రభాతవార్త

సింగరేణి మండలం మాణిక్యారంలో బుధవారం పోలీసు, రెవిన్యూ, ఎన్‌ఫోర్స్ మెంటు అధికారులు దాడిచేసి అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 9క్వింటాళ్ల 20 కేజీల బియ్యాన్ని స్వాదీనం చేసుకున్నారు. మాణిక్యారంకు చెందిన గుజ్జర్లపూడి కిష్టయ్య ఇంట్లో రేషన్ బియ్యం సుమారు 23 సంచులు ఉండగా వాటిని స్వాదీనపరుచుకుని రెవిన్యూ అధికారులు పంచనామా నిర్వహించారు. పూర్తిస్థాయి వివరాలతో విచారణ నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో సింగరేణి రూరల్ సిఐ ఆరీఫ్ అలీఖాన్, ఎస్ఐ పి రామారావు, రెవిన్యూ ఎన్‌ఫోర్స్‌మెంటు ఆర్ఐ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆవిర్బావ దినోత్సవం

**ములకలపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** భారత కార్మిక వర్గ శ్రేయస్సు కోసం ఏఐటీయూసీ కార్మిక సంఘము 1920 అక్టోబర్ 31న ఆవిర్భావం చెంది 103ఏళ్ళు కల్గిన ఏకైక ఘనమైన పోరాటాల చరిత్ర ఏఐటీయూసీ దక్కిందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ అన్నారు. ములకలపల్లి, రాజుపేట, పూసుగూడెం, జగన్నాథపురంలో జరిగిన వేడుకల్లో జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ...కార్మికవర్గ అభివృద్ధి కోసం అనేక చట్టాలు 44 లేబర్ కోడ్‌లు సాధించి, కార్మిక ఉద్యోగ కుటుంబాల్లో వెలుగులు నింపిన చరిత్ర ఏఐటీయూసీకి ఉందని లాలలజపతిరాయ్, జవహార్‌లాల్ నెహ్రూ, వీవీ గిరి, ఇంద్రజిత్ గుప్త లాంటి ఉద్దంతులు ఏఐటీయూసీకి నాయకులుగా ఉన్నారని అన్నారు. పోరాటాల ద్వారా పరిశ్రమలు, బ్యాంక్స్, జాతీయ కరణ చెయ్యగా 70ఏళ్ళు కాపాడిన ప్రభుత్వరంగ సంస్థలు మొత్తం మోడీ ప్రభుత్వం ప్రైవేట్ పెట్టుబడి దారులకు అమ్మకాలు చేస్తున్నరని విమర్శలు చేశారు.




## యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ఔదార్యం

### -అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి చేయూత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఓ అగ్నిబాధిత కుటుంబానికి యలమంచి సీతారామయ్య ట్రస్ట్ అండగా ఉండి చేయూతనిచ్చింది. గత రెండు నెలల క్రితం దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న దళాయి సాయిలక్ష్మీ అనే మహిళకు చెందిన పూరిళ్ళు ప్రమాదవశాత్తు అన్నిప్రమాదం సంబవించి పూర్తిగా దగ్ధమైంది. అగ్నిప్రమాద సమయంలో సాయిలక్ష్మి తన కూతురు వద్ద హైద్రాబాద్‌లో ఉంది. ఈ అగ్నిప్రమాదంలో పూర్తిగా ఇల్లు దగ్ధమై ఇంట్లో ఉన్న సామగ్రి, దస్తులు అగ్నిప్రమాదం ఆహుతి అయ్యాయి. ఈ అగ్నిప్రమాదంలో పూర్తిగా నిరాశ్రయులై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం సుమారు రూ.13వేలు విలువ చేసే వంట సామాగ్రి, నిత్యావసర సరుకులు, బియ్యం, గ్యాస్ బండ, గ్యాస్ పొయ్యి తదితర సామాగ్రిని ట్రస్ట్ ప్రతినిధి యలమంచి శ్రీనుబాబు, దుమ్ముగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మడి రాజేష్ చేతులమీదుగా అందించారు. ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తంగా నిలిచిన వైఎస్ఆర్ ట్రస్ట్ పేద కుటుంబాలకు అందిస్తున్న సేవలను బాధిత కుటుంబం కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యలమంచి వంశీకృష్ణ, బైరెడ్డి సతీష్, సారేపల్లి శ్రీనాధులు, బర్రి నర్సింహారావు, కర్రి రవీంద్రకుమార్, దల్లి వేణుబాబు, దల్లి సతీష్, వేముల వెంకటేశ్వరరావు, జమలాపూరి శంకర్, బాబురావు, యడ్లశంకర్, చనిగంజి రాంబాబు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలంలోని రాజుపేట కాలనీలో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటిలో అనుమానితుల ఎవరైనా ఉన్నారా అనే నేపథ్యంలో పోలీసులు సోదాలు చేసారు. సరైన ధ్రువపత్రాలు లేని సుమారు 30 ద్విచక్రవాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ విఎన్‌రావు, 50 మంది సివిల్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు సదస్సు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

విద్యుత్ నియంత్రణ మండలి అమలులోకి వచ్చిన రోజు సందర్భంగా గురువారం నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ(ఎన్‌పీడీసీఎల్) ఆధ్వర్యంలో భద్రాచలం డివిజనల్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు ఏర్పాటు చేసినట్లు డీఈ కె.జీవన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు విద్యుత్ బిల్లులకు సంబంధించిన ఫిర్యాదులు, కొత్త విద్యుత్ కనెక్షన్లు, లోవోల్టేజ్ సమస్య, విద్యుత్ పోల్స్, మీటర్ రీడింగ్‌పై ఫిర్యాదులు, లైన్లో మరమ్మతులు, తొలగించిన కనెక్షన్ల పునరుద్ధరణ, క్యాటగిరి మార్పు తదితర అంశాలపై ఈ సదస్సు నిర్వహిస్తున్నందున సమస్యలు ఉన్న వినియోగదారులు ఈ సదస్సుకు హాజరై లిఖితపూర్వకంగా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చునని ఆయన అన్నారు.

# ఇప్పటి వరకు సాగులో ఉన్న భూములన్నింటికీ పట్టాలు ఇవ్వాలి

### -పోడు సర్వేలలో రాజకీయ జోక్యం నివారించాలి

### -సీపీయం రాష్ట్ర కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




ఇప్పటివరకు గిరిజనుల సాగులో ఉన్న పోడుగులన్నింటికీ పట్టాలు ఇవ్వాలని, సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన పేదల అందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని, భద్రాచలం పట్టణంలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం విడనాడాలని సిపిఎం భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. భద్రాచలం చందరావు భవన్‌లో కారం పుల్లయ్య అధ్యక్షతన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అనేక సమస్యలు పేర్కొని ఉన్నాయని, పరిష్కారానికి నోచుకోవడం లేదని విమర్శించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పోడు భూముల సర్వేల విషయంలో రాజకీయ జోక్యం నివారించాలని, అర్హత కలిగి అనేక సంవత్సరాలుగా సాగుదారులుగా ఉన్న గిరిజనుల అందరికీ పట్టాలు ఇచ్చే విధంగా సర్వేలు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఈసర్వే కమిటీలలో రెవిన్యూతో పాటు ఫారెస్టు అధికారులు కూడా ఉండటం వలన సమస్యలు తలపెడుతున్నాయని అన్నారు. పోడు భూములు అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుని పంటలు అనుభవిస్తున్న గిరిజనులపైన గతంలో కేసులు పెట్టిన ఫారెస్టు అధికారులు వారిని వారు సమర్ధించుకోవడం కోసం ఆ సాగు భూములను సర్వే చేయకుండా అడ్డుపడుతున్నారని అన్నారు. ఈ పరిణామాల వలన గ్రామాలలో శాంతిభద్రతల సమస్యలు వెల్లువెత్తే అవకాశం ఉన్నదని అన్నారు. ఫారెస్టు అధికారులు ఎవరి ఆధీనంలో ఎంత భూమి ఉంది అనే సర్వే చేసి ప్రభుత్వానికి విన్నవించవలసి ఉండగా వీరు అతిగా జోక్యం చేసుకొని అర్హులైన గిరిజనులకు భూములను సర్వేలు చేయకుండా అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. అందుకే రెవెన్యూ అధికారులు ఫారెస్టు వారి మాటలకి విలువ ఇవ్వకుండా ఎఫ్ఆర్సీ కమిటీల సలహాలను పరిగణలోకి తీసుకొని పోడు సర్వే సాగించాలని కోరారు. ఎఫ్ఆర్సి కమిటీలలో ఉన్న సభ్యులు గ్రామ సభలలో చర్చించి గతంలో భూములు సరిహద్దులు నిర్ణయించారని అందుకే వారికి పూర్తి అవగాహన ఉంటుందని అన్నారు. ఇప్పుడు నిర్వహించే సర్వేల కమిటీలలో ఎఫ్ఆర్సి కమిటీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. భద్రాచలం పట్టణంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన పేదలకు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. ప్రధానంగా భద్రాచలం కరకట్ట సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం, అధికారులు ఆదరాబాదరా నిర్ణయాలు చేస్తున్నారని, సమస్యలు చిత్తశుద్ధితో పరిష్కరించాలని ఆయన కోరారు. దీంతోపాటు పెన్షన్లు, దళిత బంధు విషయాలలో ప్రభుత్వం రాజకీయ జోక్యం వలన అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆర్థిక, సామాజికి పోరాటాలు ఉధృతంగా ముందుకు తీసుకు పోతామని అందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో దబ్బకట్ల లక్ష్మయ్య, గడ్డం స్వామి, రేణుక, కుమ్మరి శ్రీను, సరియం రాజమ్మ, చిలకమ్మ, చంద్రయ్య, సున్నం గంగ, కారం నరేష్, జ్యోతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు ఆర్థిక సహాయం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

తోటపల్లి గ్రామానికి చెందిన గూడుమాసు స్వరూపరాణి అనే మహిళ ఇటీవల కాలంలో తన భర్త, భర్త తల్లి అత్తయ్య 15 రోజుల వ్యవధిలోనే చనిపోవడంతో చూసేవారు లేక ఇద్దరు చిన్నపిల్లలతో ఆర్యవైశ్య మహాసభ సభ్యుల వద్దకు వచ్చి కుటుంబపోషణ నిమిత్తం చిన్నటిఫిన్ సెంటర్ నడుపుకుంటానని ఆర్థిక సహాయం చేయాల్సిందిగా కోరగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అద్యక్షులు చారుగుళ్ళ శ్రీనివాస్ సభ్యులు ద్వారా రూ.1,41,151లను బుధవారం స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో గూడుమాసు స్వరూపరాణికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ సలహాదారు మరియు భద్రాద్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ కంభంపాటి సురేష్‌కుమార్, జిల్లా కోశాధికారి చింతల వినోద్‌కుమార్, ఉపాధ్యక్షులు చారుగుళ్ళ వెంకటనాగభూషణం, పట్టణ యువజన సంఘం అద్యక్షులు కొత్త రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శులు గుడుమాసు వెంకట సత్యనారాయణ, ఇల్లందుల వెంకటేశ్వర్లు, రేపాక రాంబాబు (జూనియర్) తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీబీ చైర్మన్ నాగభూషణంను మర్యాదపూర్వకంగా కలిసిన యువత

### -యాదవ సంఘం, స్థానిక యువత ఆధ్వర్యంలో ఘన సన్మానం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని స్థానిక డిసిసిబి సారపాక బ్యాంకులను పరిశీలన నిమిత్తం బుధవారం బూర్గంపహాడ్ వచ్చిన జిల్లా సహకారం బ్యాంక్ చైర్మన్ కూరాకుల నాగభూషణంన బూర్గంపహాడ్ యాదవ సంఘ సభ్యులు స్థానిక యువత మర్యాదపూర్వకంగా కలిసి-ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు ధర్మయ్య, అఖిల భారత యాదవ మహాసభ నాయకులు డేగల రాజుయాదవ్, యూత్ సభ్యుడు హరీష్ యాదవ్, బొల్లు సాంబ, స్థానిక యువత పాల్గొన్నారు.

## సరోజినీ వృద్ధాశ్రమమునకు విరాళం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్‌లో ఉన్న సరోజినీ వృదాశ్రమం భవన నిర్మాణానికి ఐటిసిపిఎస్‌పిడిఏ-1 సభ్యులు రూ.30వేలు విలువ గల ఐరన్ అందించారు. ఎంతోమంది వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తూ వారి బాగోగులు చూస్తున్న భద్రాచలం సరోజినీ వృద్ధాశ్రమం సేవలు ప్రశంసనీయమని అందుకే వారికి చేయూతగా ఐటీసీ పిఎస్‌పిడి పి/ఎంసి 1ఏ సభ్యులు సేవా భావంతో ఆశ్రమంలో అదనపు రూమ్ నిర్మాణం కొరకు రూ.30వేల ఐరన్ మెటీరియల్ విరాళంగా ఇచ్చారని వారు పేర్కొన్నారు. ఇలాంటి సహాయ కార్యక్రమాలు మునుముందు ఇంకా జరిగితే అనేకమంది వృద్ధుల్ని ఆదుకుంటామని అందరు ఈ మంచి కార్యక్రమంలో తమకు తోచిన ఆర్థిక సహాయ సహకారాలు అందించగలరని వృద్ధాశ్రమం నిర్వాహకురాలు సరోజినీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు జగన్, సాయిబాబు, లక్ష్మీనారాయణ, జగదీష్, ప్రణీత, విజయ్, సాయి మురళి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులతో లింగాల సమీక్ష



**మధిర, నవంబర్ 2, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు బుధవారం పేర్కొన్నారు. మధిరలోని తన కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి అందేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ యంత్రాంగాన్ని కోరారు. అలాగే వ్యవసాయ సంబంధిత గృహ సంబంధిత విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించే చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ పంచాఇయతీల పరిధిలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఎంపీవో పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. అదే విధంగా మడుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్ సమస్యపై అవార్డుల కౌన్సిలర్లు జడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకురావడంతో వారం రోజుల్లోగా ఆ సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి ఎంపీవోకి సూచించారు. మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని డా॥ మాలతితో ఫోన్‌లో మాట్లాడిన లింగాల ఈ నెల 8వ తేదీన మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణానికి చెందిన రామభక్త సీతయ్య, కళాపరిషత్ నిర్వాహకులు బాబ్జ, పుతుంబాకా శ్రీకృష్ణప్రసాద్‌ల ఆద్వర్యంలో ఈ నెల 15,16వ తేదీలలో జరిగే బాలోత్సవ బ్రోచర్లను లింగాల కమల్‌రాజు విడుదల చేశారు. చిరు వ్యాపారులు వారి సమస్యలపై జడ్పీ చైర్మన్ కమల్‌రాజుకు వినితి పత్రం అందజేశారు. కార్యాలయంలో ఆయనను మండల పరిధిలోని గ్రామాలకు చెందిన ప్రజలు కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు.




## సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

**మధిర, నవంబర్ 2, ప్రభాతవార్త :**



మునుగోడు ఉప ఎన్నికల నైపథ్యంలో బీజేపీ నాయకులపై టీఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహించిన దాడులు పట్ల బీజేపీ శ్రేణులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని ఆర్వీ కాంప్లెక్స్ వద్ద సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మలు దగ్దం చేశారు. ఈ సందర్బంగా ఆ పార్టీ రాష్ట్ర దళిత మోర్చా ఉపాధ్యక్షుడు పెరుమాలపల్లి విజయరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు సాంబశివరావులు మాట్లాడుతూ.... మునుగోడు ఉప ఎన్నికలలో టీఆర్ఎస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడడంతో పాటు బీజేపీ అభ్యర్దిని ప్రచారాలు చేసుకోకుండా అడ్డుకున్నారని విమర్శించారు. చివరి రోజు ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి ఈటల రాజేందర్ కాన్వయ్ పై బీజేపీ కార్యకర్తలపై, టీఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. ఈ సంఘటనపై ప్రభుత్వానికి దైర్యం, దమ్ముంటే పారదర్శకమైన విచారణ నిర్వహించి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాతృ సంస్థలో చేరికలు



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్, 02, ప్రభాతవార్త:**

గత కొంతకాలంగా కొన్ని కారణాల చేత న్యూడెమొక్రసీ పార్టీకి దూరంగా ఉంటూ మళ్ళీ అనేక మంది మాతృ సంస్థలోకి చేరుతున్నారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మండల వెంకన్న తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఇటీవల పార్టీకి దూరంగా ఉంటున్న తొర్రూరు ప్రాంతానికి చెందిన చిర్రా యాకయ్య, తొట్టి హరీష్‌తో పాటు మరికొంతమంది పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువ కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హలావత్ లింగ్యానాయక్, ఆలకుంట్ల సాయన్న, లింగన్న, భిక్షపతి, కమలాకర్; ఎస్‌కె. జవాన్, నాగరాజు, మురళి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే ఈటలపై దాడి



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్, 02, ప్రభాతవార్త:**

మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో బిజెపి పార్టీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి విజయం సాధిస్తాడనే భయంతోనే టీఆర్ఎస్ పార్టీ గుండాలు హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ దంపతులపై, కార్యకర్తలపై దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, మండల వైస్ ఎంపీపి యల్ది మల్లయ్య గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో దాడికి నిరసనగా ఆందోళన చేపట్టి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడులో జరిగే ఉప ఎన్నికల్లో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అవినీతి అక్రమాలతో ప్రజలు విసిగెత్తిపోయారని, మునుగోడుతో పాటు 2023లో జరిగే సాధారణ ఎన్నికల్లో కూడా బిజెపి గెలిచి రాజ్యాధికారం స్థాపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కాచువాల శ్యామ్‌సుందర్ శర్మ, జిల్లా బిజెవైఎం అధ్యక్షులు సిరికొండ సంపత్, ముల్లంగి ప్రతాప్ రెడ్డి, పట్టణాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఆకుల శ్రీనివాస్, డా॥ సంపత్, ఉపాధ్యక్షులు మల్లం యశ్వంత్, ధరావత్ గణేష్, చిట్టిమల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపిలు దోపిడి చేస్తున్నాయి



**మహబూబాబాద్ రూరల్, నవంబర్, 02, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో బిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు ప్రజలను దోపిడి చేస్తున్నాయని పివోడబ్ల్యు జాతీయ కన్వీనర్ వి. సంధ్య అన్నారు. బుధవారం మండలంలోని కంబాలపల్లి, కొత్తగుంపు గ్రామాలలో జరిగిన వారోత్సవాల సభలో ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు 3 ఎకరాలు ఇవ్వలేదని, అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నాయని కేంద్రంలోని బిజెపి ఆదాని, అంబానీలకు బిఎస్ఎన్ఎల్ రైల్వే స్టేషన్, ఎల్ఐసి ఇతర ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేసి అప్పగిస్తుందన్నారు. ప్రధానమంత్రి మోడీ అనేక హామీలు ఇచ్చి దేశంలో ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, నాయకులు దేశెట్టి రామచంద్రయ్య, భూక్యా పద్మ, మురళి కృష్ణ, వెంకన్న, నర్సయ్య, నాగరాజు, బన్ని, కవిత, సోమనర్సయ్య, గుజ్జు దేవేందర్, పాల్గొన్నారు.

## అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదు



**మరిపెడ, నవంబర్, 02, ప్రభాతవార్త:**

ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ అసాంఘీక కార్యకలాపాలకు ఎవరైన పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటారని తొర్రూరు డిఎస్పీ రఘు అన్నారు. బుధవారం ఇక్కడ మనలో మార్పు కార్యక్రమంలో సిఐ సాగర్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులచే మానవ హారం, చట్ట ఉల్లంఘన పనులు ఏమి చేయమని ప్రతిజ్ఞ చేయించారు సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ ప్రభుత్వ నిషేధిత గంజాయి పండించడం, రవాణా చేయడం, నాటుసారాయి తయారి, విక్రయాలు బెల్లం, రేషన్ బియ్యం అక్రమ వ్యాపారాలు ఎవరు చెయ్యొద్దన్నారు. చేసే వారిపై గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ఎలాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, మంచిగా చదువుకొని సమాజంలో మంచి పౌరులుగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పవన్ కుమార్, సంతోష్, ఘన్సీ, పోలీస్ సిబ్బంది, కళాశాల విద్యార్థులు, పాల్గొన్నారు.

## శ్రీవేట వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల హుండీలెక్కింపు

**గార్ల, నవంబర్2 ప్రభాతవార్త:**

మండల పరిధి మర్రిగూడెం గ్రామం గతనెలలో వారంరోజుల పాటు జరిగిన వేటవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలలో స్వామివారికి భక్తులు హుండీలో సమర్పించుకున్న కానుకలను బుధవారం హుండీలెక్కింపు చేపట్టారు. ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాధ్యాక్షులు బూడిద రాణి, మర్రిగూడెం సర్పంచ్ భూక్యబుజ్జి, కమిటి సభ్యులు, అర్చకుల సమక్షంలో హుండీకానుకలను లెక్కించారు మొత్తం 87,920 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్స వాలను సహకరించి విజయవంతం చేసినందుకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే హరిప్రియను కలిసిన నాయకులు

**గార్ల, నవంబర్2 ప్రభాతవార్త:**

శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్‌ను మండల పరిధి టిఆర్ఎస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటివల ఆడపిల్లకు జన్మనించిన సందర్బంగా మండల టిఆర్ఎస్ నాయకులు, మాజిసర్పంచ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు, స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. శభాకాంక్షలు తెలిపిన వారిలో మండల టిఆర్ఎస్ నాయకులు భూక్య హరిలాల్, మాళోత్ శంకర్, బాణోత్‌బాలు, బాణోత్ కిషన్, కృష్ణ, ఎద్దువెంకన్న, మర్రిగూడెం మాజీ సర్పంచ్ మూడ్ నందులాల్, తదితరులున్నారు.

## బ్యాంకు లావాదేవిలపై అవగాహన సదస్సు

**బోనకల్, నవంబర్ 2, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో నాబార్డ్ వారి ఆర్థిక సహాయంతో బోనకల్ ఏపీజీవీబీ బ్యాంకు ఆధ్వర్యంలో కళా జాతర, బ్యాంకు లావాదేవిల గురించి బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సీతారాములు మాట్లాడుతూ.... బ్యాంకులో డిపాజిట్లు చేయుట వలన వికాస్ 666లపై 7.10శాతం, 999లపై 7.50శాతం వడ్డీ రేట్లు ఇవ్వడం గురించి, బ్యాంకు ఇన్సూరెన్స్ అయిన ప్రధానమంత్రి సురక్ష భీమా 20శాతం, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా 436శాతం, ప్రమాధభీమా రూ. 1000ల పాలసీలపై అవగాహన ఆహ్వాన కల్పించుట, మొబైల్ ద్వారా వచ్చే ఓటీపీ మోసాల గురించి, దిశ మొబైల్ యాప్ ద్వారా 18సంవత్సరాలు పైబడిన వారికి ఏపీజీబీ బ్యాంక్ అకౌంట్‌ను ఫోన్‌లోనే క్రియేట్ చేయడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఎఫ్ఐ గిరిబాబు, కాలేజీ ప్రిన్సిపాల్ నళిని, లెక్చరర్స్, విద్యార్దినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తేదీ వరకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు గడువు పెంపు

**చింతకాని, నవంబర్ 2, ప్రభాతవార్త :**

తెలంగాన స్టేట్ ఓపెన్ స్కూల్‌లో దూర విద్య విధానంలో చదువుకునేందుకు అడ్మిషన్ల గడువు పెంచడం జరిగిందని చైతన్య ఓపెన్ స్కూల్ కరస్పాండెంట్ షేక్ హుస్సెన్ బుధవారం తెలిపారు. మండల కేంద్రమైన చింతకాని తహాశీల్దార్ కార్యాలయంలో ఓపెన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తూటికుంట్ల గ్రామంలో చైతన్య ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ఆయన అన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునేందుకు ఆసక్తి కలిగిన విద్యార్థులకు చైతన్య ఓపెన్ స్కూల్‌లో చేరవల్సిందిగా ఆయన కోరారు. అడ్మిషన్‌లు తీసుకునేందుకు చివరి తేదీ ఈ నెల 10వ తేదీ వరకు ఉందని ఇట్టి సువర్ణవకాశాంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంటర్మీడియట్‌లో హెచ్ఈసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపులకు అవకాశం ఉందని ఆయన అన్నారు.




## ఎమ్మెల్యేను కలిసిన యాదవ సంఘం నాయకులు

*పాల్వంచ రూరల్, నవంబర్ 2 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండలంలోని పాండురంగాపురం, సూరారం గ్రామంలోని యాదవ సంఘం యూత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువ కప్పి సత్కరించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మైనార్టీ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 2 - ప్రభాతవార్త:*



ఈ నెల 11వ తేదీన మైనార్టీ సంక్షేమ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్‌పాషా కోరారు. బుధవారం జిల్లా మైనార్టీ అధికారి సంజీవరావుకు కలిసి వినతి పత్రాన్ని అందించారు. దేశంలో ముస్లీం స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మొట్టమొదటి కేంద్ర విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతిని ప్రభుత్వం మైనార్టీ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. కానీ జిల్లాలో ఏ ఒక్క ప్రభుత్వ కార్యాలయాలోలన ఆజాద్ జయంతిని నిర్వహించడం లేదని, ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో హుస్సేన్‌ఖాన్, షకీల్, జాకీర్ హుస్సేన్‌లు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

**-ఇసుక నిల్వలను స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు**

**-'వార్త' కథనానికి స్పందన**

*ములకలపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త :*

నిల్వ ఉంచిన ఇసుకను ఓ కాంట్రాక్టర్ అక్రమంగా రవాణా చేయడమే కాకుండా పాములేరు వాగు నుంచి రాత్రి వేళల్లో అక్రమ రవాణాకు పాల్పడుతున్న విషయంపై 'వార్త దినపత్రిక'లో "వచ్చేది వస్తుంది...పోయేది పోతుంది...పాడింది గోరంత..తరలించేది కొండంత' అనే శీర్షికన బుధవారం కథనం ప్రచురితమవ్వగా దీనికి రెవెన్యూ అధికారులు స్పందించారు. దీంతో హుటాహుటీన వేలంపాటలో పాడిన ఇసుక నిల్వలు పాములేరు వాగు సమీపంలో ఉండగా అక్కడకు ఆర్ఐ వెంకటేశ్వర్లు గుర్తించి ఆ ఇసుక నిల్వలను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. తహశీల్దార్ వీరభద్రం ఆదేశాల మేరకు ఈ చర్యలకు దిగడంతో అక్రమ ఇసుక రవాణా గుట్టు బట్టబయలైంది. వేలంపాటలో దక్కించుకున్న ఈ ఇసుక నిల్వలకు ముగ్గుపోయించి మరీ సీజ్ చేశారు. అలాగే సదరు కాంట్రాక్టర్‌ను ఈ ఇసుక నిల్వలు తరలించే ప్రయత్నం చేయవద్దని ఆదేశించారు. అంతేకాకుండా విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ వీరభద్రం సైతం తెలిపారు. మండలంలో అక్రమంగా ఎలాంటి ఇసుక రవాణా జరిగినా ఉపేక్షించేదిలేదని, మట్టి, ఇసుక తోలకాలు జరిగితే తమకు సమాచారం అందించాలన్నారు.

# 'ఇంటిపన్ను'లో అక్రమ వసూళ్లు

**- దర్జాగా దండుకుంటున్న కార్యదర్శి**

**- సర్పంచ్‌కు చెప్తే వెయ్యి రూపాయలు డిస్కౌంట్**

**- సర్పంచ్, కార్యదర్శి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పంచాయతీ ప్రజలు**

**- బాధ్యులపై చర్యలు తప్పవు : ఎంపీడీవో**

*పాల్వంచ, నవంబర్ 2 - ప్రభాతవార్త:*

'చారణా కోడికి... బారణా మసాలా' అన్న సామెతలా ఉంది పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌ల వ్యవహారం... ఎందుకంటే పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేది ఒకరైతే... పంచాయతీ కార్యకలాపాలు, సిబ్బందితో పనులు చేయించడం, పంచాయతీకి వచ్చే నిధులు, ఖర్చుల మొత్తం తెలిపేది మాత్రం మరొకరు... ఆ ఇద్దరు ఒక్కటయ్యారు... ఏది జరిగినా వారిద్దరి మధ్యలోనే ఉంటుంది... ఆ విషయం బయటికి తెలిసే ఛాన్సే లేదు... అంటే వీరిద్దరు మంచి స్నేహితులు... లేక సోదరులు అనుకుంటే పొరపాటే నండోయ్... అసలు బాల్యమిత్రుల మధ్య కూడా ఇంత అన్యోన్యత ఉండదు కాబోలు... వీరి మధ్య ఉన్న అన్యోన్యత మొత్తం ఎవరిని ముంచుదామా... ఎవరి నుంచి ఎంత దండుకుందామా... పైసలన్నీ ఎలా మూటగట్టుకుందామా అనే వ్యవహారానికే పరిమితం కాబోలు అని పంచాయతీ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇంటిపన్నుల వసూళ్లలో పంచాయతీలో ఒక రేటు, పట్టణ ప్రాంతాల్లో మరో రేటు ఉంటుంది. ఎందుకంటే రూరల్ ఏరియాలో ఇంటి పన్ను మాత్రం చాలా తక్కువగా ఉంటుంది. ఏడాది రూ.150 నుంచి రూ.300 లేదా రూ.500 వరకు మాత్రమే



ఉంటుంది. కానీ ఈ ప్రబుద్దులు ఇద్దరు కలిసి ఏకంగా వేలల్లోనే పన్నులు వసూలు చేస్తూ అధికారికంగా మాత్రం వందల్లో వసూలు చేసినట్లు రికార్డుల్లోకి ఎక్కించి వేలల్లో వచ్చిన సొమ్మును మాత్రం తమ జేబుల్లోకి వేసుకుంటున్నారు. ఇదేక్కడ జరుగుతోందని అనుకుంటున్నారా.. పాల్వంచ మండలం ఉల్వనూరు పంచాయతీలో కార్యదర్శి, సర్పంచ్ చేస్తున్న నిర్వాకం ఇదే...

**- దర్జాగా దండుకుంటున్న కార్యదర్శి**

అతని చేతిలోనే కలం... ఆ కలంతో ఏది రాస్తే అదే నిజం... అసలు ఆ పెన్ను గీతతో ఎన్ని సున్నాలు పెడితే అన్ని వేలు ప్రజలు చెల్లించుకోక తప్పదు. తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ అమాయక ప్రజల నుంచి ఇంటిపన్నుల వసూళ్ల పేరుతో ఉల్వనూరు పంచాయతీ కార్యదర్శి భారీగానే దండుకుం



టున్నాడు. అసలు పంచాయతీ అవసరాలకు, ఇతర ఖర్చుల నిమిత్తం, పంచాయతీ అభివృద్ధికి పన్నుల రూపంలో వచ్చిన డబ్బులను అధికారిక లెక్కల ద్వారా చూపించి తరువాత అభివృద్ధి పనుల కోసం ఆ డబ్బులనే వాడతారు. అయితే పంచాయతీలో డబ్బులు వచ్చే ఎలాంటి సోర్స్ ఉన్నా కానీ సర్పంచ్, కార్యదర్శులకు వరంలా మారుతోంది. అతను ఎంత చెప్తే అంతే ఇవ్వాల్సి ందే అవుతోంది. దర్జాగా పంచాయతీ కార్యదర్శి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నా జిల్లా పంచాయతీ అధికారి, మండల పంచాయతీ అధికారి, మండల అభివృద్ధి అధికారులు ఏం చేస్తున్నారంటే ప్రజలు ఆరోపిస్తున్నారు.

**- సర్పంచ్‌కు చెప్తే వెయ్యి రూపాయలు డిస్కౌంట్**

ఉల్వనూరు పంచాయతీలో ఇంటి పన్నుల వసూళ్లలో కార్యదర్శి, సర్పంచ్‌లు కలిసి కొత్త ట్రెండ్‌కు తెరలేపారు. అసలు పంచాయతీలో ఒక్కో ఇంటి నుంచి రూ.200 లేదా రూ.300 వసూలు చేయాల్సి ఉంటుంది. కానీ కార్యదర్శి మాత్రం ఈ వందలకు ముందు 3 వేలు అని చేర్చి మొత్తం రూ.3300 వసూలు చేస్తున్నారు. ఒక్కో ఇంటి నుంచి పన్నుల రూపంలో రూ.3300 ఇవ్వాల్సి ందేనంటూ హుకుం జారీ చేశారు. అయితే కొంత మంది తెలియక ఆ డబ్బులు కడితే మరికొంత మంది తమకు సర్పంచ్ తెలుసునని చెప్తే.. ఆ సర్పంచ్‌కు వీరు చెప్పడం వల్ల ఆయన సహృధ్భావంతో వెయ్యి రూపాయలు డిస్కౌంట్ ఇప్పిస్తాడు... అప్పుడు మరికొంత మంది రూ.2200 లేదా రూ.2300 చెల్లిస్తున్నారు. అంటే తమ సర్పంచ్ తమకు రూ.వెయ్యి డిస్కౌంట్ ఇప్పించాడంటూ ప్రజలు సంబుర పడుతున్నారే కానీ తమ వద్ద నుంచి వేలల్లో డబ్బులు వసూలు చేస్తున్నారనే విషయాన్ని గుర్తించలేకపోతున్నారు. అయితే కొంత మంది మాత్రం ఇది గమనించి వారి అకృత్యాలకు తెరదించాలని ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సర్పంచ్, సెక్రటరీపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఈ విషయంపై ఎంపీడీవోను వివరణ కోరగా... కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటాం. బాధ్యులు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదు. నిజనిర్ధారణ జరిగితే కఠిన చర్యలు తప్పవు.

## కార్మికులకు రోజు కూలీ రూ.500 ఇవ్వాలి : ఏఐటీయూసీ

*ములకలపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త :*

ఫారెస్టు నర్సరీల్లో పనిచేస్తున్న కార్మికులకు రోజువారీ కూలీ రూ.500 ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎండీ.యూసుఫ్ డిమాండ్ చేశారు. బుధవారం నర్సరీల్లో పనిచేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ఆయన పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పని సమయంలో ఏదైనా విషసర్పాలు, తేళ్లు కాటువేసినా వారికి చాలా ప్రమాదం జరుగుతుందని, ఆ బాధ్యత ఫారెస్టు అధికారులదేనని, పని కార్మికులకు గ్లౌజులు ఇవ్వాలని, వారం రోజులకు ఒకసారి పేమెంట్



ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో హక్కుల కోసం పోరాటాలు చేస్తామని, దీనికి కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాచూరి వెంకటేశ్వరరావు, లంబాడీ శ్రీను, సడియం పోతప్ప, దారా బాలరాజు, రాచూరి రమణ, ఫంకు శ్రావణి, పుల్లమ్మ, ప్రియలత, రాజమ్మ, గొల్ల లావణ్య, నాగరాజమ్మ, చంద్రమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

# ఛలోఢిల్లీ ధర్నాను జయప్రదం చేయండి

*కొత్తగూడెం, నవంబర్ 2 - ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక వ్యతిరేక విధానాలను ఆపాలని బీఎంఎస్ కార్యదర్శి పి.మాధవ్‌నాయక్ డిమాండ్ చేశారు. సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ కొత్తగూడెం ఏరియా కమిటీ ఆధ్వర్యంలోజీకేవోసీలో కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు మొగిలిపాక రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు,. ఈ నెల 17వ తేదీన బీఎంఎస్ ఆధ్వర్యంలో ఢిల్లీ పార్లమెంట్ భవనం ఎదుట భారీ ధర్నాను జయప్రదం చేయాలిన కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చర్యలను నిరసిస్తూ రాజకీయాలకు అతీతంగా డిమాండ్లను పరిస్కరిం చాలని అన్నారు. , ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ ఆపాలని, బొగ్గు గని కార్మికులకు 11వ వేతన ఒప్పందం త్వరగా పూర్తి చేసి అమలు చేయాలన్నారు. మొగిలిపాక రవి, ఎం. ప్రభాకర్‌రావు, టీఎస్ పవన్‌కుమార్, సంగం చందర్, ఊట్ల గణేష్, బీమా, రాజమౌళి పాల్గొన్నారు.

## ముస్లీంల శ్మశాన వాటికకు వెళ్లే దారికి సీసీ రోడ్డు వేయాలి

*జూలూరుపాడు, నవంబర్ 2 - ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ఆర్యవైశ్యకల్యాణ మంటపంలో జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే లావుద్యా రాములు నాయక్‌ను కలిసి వినతి పత్రం అందించారు. జూలూరుపాడు పంచాయతీ పరిధిలో ముస్లీంల స్మశాన వాటికకు వెళ్లే దారికి సీసీ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. అధిక వర్షాలతో దారి బురదమయం అవుతుందని మైనార్టీ సోదరులు ఎమ్మెల్యేకు పరిస్థితిని వివరించారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు సిద్దిక్, షేక్ బాబు, యూసుఫ్, లీఫ్, టీఆర్ఎస్ నాయకులు షేక్ మహబూబ్, షేక్ సుభాని, సల్మాన్‌ఖాన్, పాషా, పాల్గొన్నారు.



# బోదకాలు నివారణకు ఫస్ట్‌ఎయిడ్ కిట్ సరఫరా

కొత్తగూడెం, నవంబర్ 2 - ప్రభాతవార్త: బోదకాలు నివారణకు ఫస్ట్‌ఎయిడ్ కిట్‌ను జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ సరఫరా చేశారు. బోదకాలు వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన కిట్లను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... బోదకాలు వ్యాధితోబాధపడుతున్న వారికి ఫస్ట్ ఎయిడ్ కిట్ కలెక్టర్ చేతులు మీదుగా అందించడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా బోదకాలుతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు 269 మందికి వీటిని అందించారు. డీఎంహెచ్‌వో దయానందస్వామి, ప్రోగ్రాం ఆఫీసర్ శిరీష, డాక్టర్ నాగేంద్రప్రసాద్, డాక్టర్ శ్రీనివాసరావు,



డాక్టర్ సుజాత, ఏమోజీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## గణేష్‌టెంపుల్‌లో ప్రత్యేక అభిషేకాలు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 2 - ప్రభాతవార్త:



కార్తీకమాసం సందర్భంగా జిల్లా కేంద్రం లోని ఎంజీరోడ్‌లో ఉన్న శ్రీ విజయవిగ్నేశ్వర స్వామి ఆలయం లో స్వామి వారి కి పంచామృతాభిషేకాలు చేశారు. ఈ నెల 23వ తేదీ కార్తీక మాసో త్సవం జరుగుతుందని ఆలయ అర్చకులు తెలిపారు. ఇందులో భాగంగా స్వామివారికి అలంకరణ, ఉండ్రాళ్ల పూజ, నీరాజన మంత్రపుష్పం జరిగాయని చెప్పారు.

## పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి : డీపీవో

చుంచుపల్లి, నవంబర్ 2 - ప్రభాతవార్త:



పంచాయతీల్లో పారిశుధ్య పనులను ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్ అన్నారు. బుధవారం మేజర్ పంచాయతీ విద్యానగర్‌కాలనీలో ఆయన పర్యటించారు. అన్ని వార్డుల్లో తిరిగి పారిశుధ్య పనులను పరిశీలించారు. మురుగునీటి నిల్వలను పరిశీలించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఇంకుడు గుంతలు నిర్మించాలని, మరలా పంచాయతీకి రెండు రోజుల్లో వస్తానని పరిస్థితులు మెరుగుపడాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీవో గుంటి సత్యనారాయణ, సెక్రటరీ బొంతు బాబురావు, సిబ్బంది దుర్గాప్రసాద్, బోసుబాబులు ఉన్నారు.

## కూరా బాలకృష్ణ వర్ధంతి సందర్భంగా అన్నదానం

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 2 - ప్రభాతవార్త:



కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో కూరా బాలకృష్ణ 22వ వర్ధంతి సందర్భంగా శ్రీజ్యోతి అనాథ వృద్దాశ్రమంలో బుధవారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూరా శ్రీధర్ మాట్లాడుతూ... గత పది సంవత్సరాల నుంచి నిరుపేద విద్యార్థులకు, అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో కావాల్సిన వసతులు కల్పిస్తున్నామన్నారు. బుక్స్, పెన్నులు, బ్యాగులు, మైక్ సెట్ స్కూల్ యూనీఫారంలు ప్రతీ ఏడాది చలికాలంలో యాచకులకు, నిరుపేదలకు దుప్పట్లు అందిస్తున్నామన్నారు.

## కొత్తగూడెం చేరుకున్న అన్నమయ్య గృహ సాధన చైతన్య రథయాత్ర

కొత్తగూడెం టౌన్, నవంబర్ 2 - ప్రభాతవార్త:



తిరుమల కొండపై సమతా ఆధ్యాత్మిక మూరితన అన్నమయ్య గృహాన్ని, ఆంజనేయస్వామి విగ్రహాన్ని, అన్నమయ్య విగ్రహ ప్రాంగణాన్ని పున:ప్రతిష్ట చేయాలని కోరుతూ జైభారత్, అన్నమయ్య గృహ సాధన సమితి సంయుక్త ఆధ్వర్యంలో అన్నమయ్య గృహ సాధన చైతన్య రథయాత్ర బుధవారం మద్యాహ్నం కొత్తగూడెం పట్టణంలోని పెద్దమ్మతల్లి దేవాలయాన్ని చేరుకుంది. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య ఆధ్వర్యంలో ఆలయ పూజారులు త్యాగరాజు శర్మ, రాంపవన్‌లు అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతులు, అన్నమయ్య గృహ సాధన సమితి జాతీయఅధ్యక్షుడు విజయశంకరస్వామిని పుష్పాంజలితో ఆలయంలోకి స్వాగతం పలికారు. వీరన్న, సత్యనారాయణ గోల, వెంకన్న, ఇమ్మయ్య, రాఘవదాస్, లింగయ్య, రామారావులు పాల్గొన్నారు.

## ఈ నెల 4న సైన్స్ టీచర్లకు ఓరియెంటేషన్ ప్రోగ్రాం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 2 - ప్రభాతవార్త: ఈ నెల 4వ తేదీన కొత్తగూడెంలోని సింగరేణి మహిళా కళాశాల ఆడిటోరియంలో జిల్లాలోని సైన్స్ టీచర్లకు సైన్స్ ఫెయిర్, స్కూల్ ఇన్నోవేషన్, బాలల సైన్స్ కార్యక్రమాలపై ఓరియెంటేషన్ ప్రోగ్రాంను నిర్వహించడం జరుగుతుందని డీఈవో సోమశేఖరశర్మ తెలిపారు. నవంబర్ నెలలో మూడు అంశాలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్, కేజీబీవీ మోడల్, ఆశ్రమ పాఠశాలల్లో చెందిన సైన్స్ టీచర్లు తప్పక హజరు కావాలని, మరింత సమాచారం కోసం జిల్లా సైన్స్ చలపతిరాజు 9247296012 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ ద్వారా నంబర్ ప్లేట్లు, డాక్యుమెంట్లు సరిగా లేని వాహనాలు స్వాధీనం

కొత్తగూడెం క్రైం, నవంబర్ 2 - ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లోభాగంగా నంబర్ ప్లేట్లు లేని, సరైన పత్రాలు లేని వాహనాలను పోలీసులు తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు. అనంతరం ఆ వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు పోలీస్ అధికారులకు చూపించి తిరిగి తమ వాహనాలను పొందవచ్చని తెలిపారు. కావున వాహనదారులంతా తమ వాహనాలకు అన్ని పత్రాలు కలిగి ఉండేలా చూసుకోవాలని విజ్ఞప్తి చేరశారు. తమ ప్రాంతాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.

## అంబేద్కర్‌విగ్రహంపై జరిగిన దాడిని ఖండించిన మాలమహానాడు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 2 - ప్రభాతవార్త:



జోగులాంబ గద్వాల్ జిల్లాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహంపై జరిగిన దాడిని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ ఖండించారు. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వారు నిరసన తెలిపారు. జూరాల ప్రాజెక్టు ధరూర్ మండలం రేవులపల్లి గ్రామంలో రఘు అనే అగ్రకుల వర్ణాలు చెందినటువంటి వ్యక్తి అంబేద్కర్ విగ్రహాన్ని విచక్షణా రహితంగా ధ్వంసం చేయడాన్ని తాము ఖండిస్తున్నామని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసరి అశోక్, గుడివాడ రాము, పోలమురి చక్రధర్, కలవల నగేష్, నాని, మహేష్‌లు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఐదుశాతం రిజర్వేషన్ అమలు చేయాలి

చంద్రుగొండ, నవంబర్ 2 - ప్రభాతవార్త: ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలలో ఐదు శాతం దివ్యాంగులకు కేటాయించాలన్న ప్రభుత్వ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలిన బుధవారం చంద్రుగొండ తహసీల్దార్ రవికుమార్‌ను టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అయిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, స్వయం ఉపాధి కోసం రుణాలు, గొర్రెలు పంపిణీ తదితర అన్ని సంక్షేమ పథకాల్లో 5 శాతం ఖచ్చితంగా వికలాంగులకు కేటాయించాలని, తద్వారా సమాజంలో అత్యంత దౌర్భాగ్య స్థితిని అనుభవిస్తున్న దివ్యాంగులకు ఎంతోకొంత



న్యాయం జరుగుతుందని, తద్వారా వారు కూడా అన్ని రంగాల్లో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. దివ్యాంగులకు అన్ని విధాలా అండగా ఉంటామని తహసీల్దార్ ఖచ్చితంగా హామీ ఇచ్చారు. కాటి నాగేశ్వరరావు, ఖాసీం, గోవింద్, శివ పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**80 లక్షలతో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాలను ప్రారంభించిన యంయల్ఏ**

**భవన స్థలదాతలకు సత్కారం**

**దమ్మపేట రూరల్ ,నవంబర్2 ప్రభాతవార్త :**





గ్రామీణ క్షేత్ర స్థాయిలో ఉన్న ప్రజలకు వైద్యం చేరువకావాలనే ఏకైక లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని, దానిలో భాగంగానే ప్రతి పంచాయితీలో క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజలకు ఆరోగ్యం అందుబాటులో ఉండాలని ఒక్కో ఆరోగ్య ఉపకేంద్రాన్ని షుమారుగా 16 లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించినట్లు అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం మండలంలో పర్యటించారు. ఈ సందర్బంగా 5 పంచాయితీలలో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ' పల్లెదవాఖానా ' కార్యక్రమం క్రింద ప్రతి పంచాయితీలోని కాలనీ, అర్బన్ ప్రాంత ప్రజలకు ఆరోగ్యం చేరువకావాలని ప్రభుత్వ పాలకులు యోచించారని, అటువంటి ప్రజారక్షక ప్రభుత్వాలను ప్రజలు అన్ని వేళలా ఆదరించాలని కోరారు. గతంలో ప్రభుత్వ దవాఖానా కు వెళితే మళ్ళీ రోగులు ప్రాణాలతో వస్తారో రారో అనే అపవాదు తెలంగాణ సాధించకముందు ఉన్న పరిస్థితి వాస్తవం కాదా ...? అన్నారు. ఆనాడు ' నేను రాను బిడ్డో సర్కారు దవాఖాన కు ' అనే నానుడి నుండి ప్రజలను సర్కారు దవాఖాన వైపు మరల్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. మండలంలో దాదాపుగా 80 లక్షల వ్యయంతో నాగుపల్లి, పట్వారిగూడెం, దమ్మపేట, ముష్టిబండ, గణేష్పాడు పంచాయితీలలో ఒక్కో ఆరోగ్య ఉపకేంద్రానికి 16 లక్షల రూపాయలు వెచ్చించి అన్ని సౌకర్యాలతో నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఆరోగ్య ఉపకేంద్రాలలో ఎల్లప్పుడూ సంబందిత ఏయన్‌యం లు అందుబాటులో ఉంటారని, ప్రతి చిన్న విషయానికి మండల కేంద్రంలో ఉన్న పిహెచ్‌సి లకు పరుగులు తీయాల్సిన అవసరం రోగులకు లేదని అన్నారు. తరచుగా దమ్మపేట, పట్వారిగూడెం,గణేష్పాడు మెడికల్ అధికారులు పొన్నగంటి మాధురి, గుత్తా నీలిమ, కొల్లికొండ శృతి లు పర్యావేక్షణ చేస్తారని యంయల్ఏ తెలిపారు.

**గ్రామ సమస్యలపై యంయల్ఏ కు వినతులు :**

ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన యంయల్ఏ కు స్థానిక ప్రజలు పలు సమస్యలపై వినతులు సమర్పించారు. ముక్యంగా దమ్మపేట మల్లారం మోడల్ కాలనీలకు సిసిరోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల గురించి స్థానికులు వినతి పత్రం అందించారు. జంగాల కాలనీ, కార్పెంటర్ కాలనీ, మల్లారం కాలనీ వాసులకు సంయుక్తంగా ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల కొరకై వినతి పత్రం అందించారు. ఆరోగ్య ఉపకేంద్రానికి దగ్గరలో ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాలకు పంచాయితీ తాగునీటి సౌకర్యం కోరుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరత్నం వినతి పత్రం అందించారు. పట్వారిగూడెం సబ్‌సెంటర్ కు కాంపౌండ్ వాల్ కావాలని స్థానిక పంచాయితీ ఉపసర్పంచ్ రెడ్డిమళ్ళ నాగయ్య కోరారు. అన్నింటికి యంయల్ఏ స్పందించి సంబందిత అధికారులకు అంచనాలను సేకరించాలని కోరారు.

**స్థల దాతలను సత్కరించిన యంయల్ఏ**

ప్రభుత్వ భవనాలను నిర్మించడానికి అవసరమైన ,అనువైన పట్టా స్థలాలను దాతలు విరాళంగా అందించడాన్ని అభినందిస్తూ, లక్షల విలువైన స్థలాలను ఉచితంగా అందించిన దమ్మపేట పంచాయితీ ఉపసర్పంచ్ దారా యుగంధర్ ను, గణేష్పాడులో స్థలం విరాళంగా అందించిన రవిని శాలువాతో సత్కరించారు. సెంటు భూమి కోసం కుటుంబ సభ్యులే వివాదాలను సృష్టిస్తున్న సమయంలో ఎటువంటి లాభాపేక్ష లేకుండా సమాజశ్రేయస్సు కోరి లక్షల విలువ చేసే స్థలాన్ని విరాళంగా అందించడం శుభపరిణామమన్నారు. అదే విదంగా జంగాల కాలనీకి అవసరమైన ప్రాధమిక పాఠశాల నిర్మానానికి అవసరమైన స్థలాన్ని కూడా ఉపసర్పంచ్ దారా యగంధర్ ఉచితంగా ఇవ్వడానికి ముందుకు రావడం మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు, బీఆర్‌యస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా అక్రమ వెంచర్

**వ్యవసాయ భూములను ప్లాట్లు చేసిన వైనం**

**సగం ప్లాట్లు అమ్మిన తర్వాత అనుమతులు**

**ఎస్ఆర్ ఎస్పీ కాల్వను దారి మళ్ళించిన నిర్వాహకులు**

**తిరుమలాయపాలెం,నవంబర్ 2, ప్రభాతవార్త ః**





ఎలాంటి అనుమతుల లేకుండా వ్యవసాయ భూములను ప్లాట్లు చేసి గజం రూ. 9వేల నుంచి 10వేలకు అమ్ముతూ రూ. కోట్లు సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా రెవిన్యూ అధికారులకు తెలియకుండానే జరుగుతంది. తిరుమలాయపాలెం మండల కేంద్రానికి కోతవేటు దూరంలో అక్రమంగా వెంచర్‌ను నిర్వహిస్తున్నారు. ఖమ్మం, వరంగల్ జాతీయ రహదారి వెంబడి సర్వే నెండర్ 245/అ వ్యవసాయ భూమిని విక్రయించి రెవిన్యూ గ్రామ పంచాయితీ అనుమతులు లేకుండా అక్రమంగా వెంచర్ నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. వెంచర్ నిర్వాహకులు ఏలాంటి అనుమతులు లేకుండా బ్రోచర్లు ఏర్పాటు చేసి ప్లాట్లను కాగితాల మీదనే విక్రయించేందుకు మధ్యవర్తులను రంగంలోకి దింపారు. ప్రభుత్వ నిబందన ప్రకారం డీటీపీసీ లే అవుట్ గ్రీన్ ల్యాండ్ రెవిన్యూ గ్రామ పంచాయితీ అనుమతులు ఉండవల్సి ఉంటుంది... కానీ అలాంటి ఏమీ లేకుండా ప్లాట్లు చేసి అమ్ముతున్నారు. వెంచర్ భూమి నుండి ఎస్సారెస్పీ కాల్వ ఉండగా అక్రమంగా కాల్వను దారి మళ్ళించి కాల్వ భూమిని పూడ్చారు. ఎస్సారెస్పీ భక్త రామదాసు నీళ్ళు వదిలినప్పుడల్లా కాల్వను దారి మళ్ళించడం వలన తిరుమలాయపాలెం చెరువులకు నీళ్ళు వెళ్ళకుండా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రెవిన్యూ నీటి పారుదల శాఖ అధికారులు స్పందించి కాల్వను యధావిధిగా ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ భూములు అక్రమ వెంచర్లు కాల్వ భూములను ఆక్రమించిన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు పూర్తి బాధితులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఖమ్మం జిల్లాలో అక్రమ వెంచర్లు అనుమతులు లేకుండా నిర్వహిస్తే విపి గౌతమ్ ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికైనా స్దానిక రెవిన్యూ గ్రామ పంచాయితీ అధికారులు స్పందించి అక్రమ వెంచర్లను నివారించాలని కోరుతున్నారు.

## ఘనంగా రామయ్య నిత్య కళ్యాణం

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :**





భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## ప్రభుత్వ హాస్టల్స్‌పై ప్రత్యేక నిఘా

**-ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.**

**-సిఐ ముత్యం రమేష్.**

**మణుగూరు క్రైమ్,నవంబర్ 02 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో బుధవారం మణుగూరు మండలం పరిధిలోని



హాస్టల్స్‌లోని వార్డెన్‌లను,ప్రభుత్వ కళాశాల ప్రిన్సి పాల్,హెడ్మాస్టర్లతో సిఐ.ముత్యం రమేష్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ.మాట్లాడుతూ... విద్యార్ధుల భద్రతే ముఖ్యమని..హాస్టల్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకో వాలని, హాస్టల్స్ ఇరువైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ హాస్టల్స్‌పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజ్‌కుమార్, పురు షోత్తంలు హాస్టల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## 41వ డివిజన్‌లో కార్పొరేటర్ కర్నాటి కృష్ణ పర్యటన

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :**

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 41వ డివిజన్ నందు సిద్దారెడ్డి కళాశాల



ఏరియాలో కొత్త కాలువల నిరా ్మణ పనులను డివిజన్ కార్పొరేటర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాణ్యాతా ప్రమాణాలతో పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మురుగు తరలించడానికి ఏ విధమైన అడ్డంకులు లేకుండా స్థానిక ప్రజల అభి ప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తూ కాల్వర్టు నిర్మాణం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డీఈఈ స్వరూపరాణి, జ్యోతి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ సతీష్, కంట్రాక్టర్ శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యల్ని తిప్పికొడదాం

**-చట్ట సవరణల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం**
**-కార్మిక విధానాలపై ఐక్యత అవసరం**
**-భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ అమలు**
**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు**





**రఘునాథపాలెం,నవంబర్ 2 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యలను తిప్పిగొడదామని, చట్ట సవరణల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటంరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా 13వ మహాసభల ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రం తీసుకువచ్చిన చట్ట సవరణల ఫలితంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాల వల్ల చట్ట సవరణలతో భవన నిర్మాణ కార్మికుల మీద తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ చర్యల ఫలితంగా కార్మికవర్గం ఆదోగతిపాలవుతుందని, ఇలాంటి నిరంకుశ ఆలోచనలను సంఘటితంగా ఐక్యతతో తిప్పికొడదామన్నారు. వెల్ఫేర్ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లయిమ్‌లను వెంటనే విడుదల చేసి కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల అడ్డాలకు స్థలాలు కేటాయించి మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు 55 ఏండ్లు నిండిన ప్రతి కార్మికునికి నెలకు 5వేల పెన్షన్ అమలు చేయాలని కోరారు. కార్మికశాఖ మంత్రి ఇటీవల ప్రకటించి మోటార్ సైకిళ్ళను వెంటనే విడుదల చేసి పంపిణీ చేయాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జిల్లాలో భవన నిర్మాణ సంఘం కొరకు కార్మికులు పాటుపడుతున్నారని పేర్కొన్నారు. ఈ మహాసభలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దోనోజు లక్ష్మయ్య, ముదాం శ్రీనివాసరావు, ఎర్రా శ్రీకాంత్, పెరుమాళ్ళపల్లి మోహన్‌రావు, ఎస్‌కె జమాల్, అమరబోయిన లింగయ్య, ఎర్రా మల్లికార్జున్, మేడికొండ నాగేశ్వరరావు, బోయినపల్లి వీరబాబు, గూడ రాంబ్రహ్మం గౌడ్, అరవపల్లి శ్రీను, టీఎస్ కళ్యాణ్, పగిడికత్తుల నాగేశ్వరరావు, భాషపొంగు వీరన్న, బుచ్చాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## యువత భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారింది

**రఘునాథపాలెం,నవంబర్ 2 ప్రభాతవార్త:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వ విధానాల వల్ల యువత భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధినేని కర్ణకుమార్ విమర్శించారు. రఘునాథపాలెం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం కామంచికల్ గ్రామంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మేకి ఇన్ ఇండియా మేడిన్ ఇండియా ద్వారా యవతకు ఉద్యోగ అవసరాలు కల్పిస్తామని మోసగించారన్నారు. దేశ యువత భవిష్యత్‌ను అందకారంలో నెట్టివేస్తున్న మోడీ పాలనకు చరమగీతం పాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఉసికల రవి, గ్రామ కార్యదర్శి బొప్పి గాంధీ, విద్యాకమిటీ చైర్మన్ పల్లె నర్సింహారావు, హనుమంతు, రాంబాబు, షాహిమ్, కోటేష్, ఉదయ్, బాలకృష్ణ, శశి, ప్రవీణ్, సందీప్, బాను, రామకృష్ణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

## మంగతాయమ్మ మృతికి భాగం నివాళి

**రఘునాథపాలెం,నవంబర్ 2 ప్రభాతవార్త:**



రఘునాథపాలెం మండలం కామంచికల్ ముత్యాలగూడెంకు చెందిన సిపిఐ సానుభూతిపరురాలు లింగనబోయిన మంగతాయమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని సిపిఐ జాతీయ సభ్యులు భాగం హేమంతరావు బుధవారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొని అమర్ రహే అంటూ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు షెల్యూట్ చేశారు.

## టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు ప్రారంభం

**-నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా డ్రైవ్**
**-రెండవ వారంలో కమిటీల ఎన్నిక**
**-నగర సమావేశంలో నేతల వెల్లడి**



**ఖమ్మం,ప్రభాతవార్త నవంబర్ 2:** జర్నలిస్టుల సంఘం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్)సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టింది. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఆకుతోట ఆదినారాయణ అధ్యక్షతన బుధవారం జరిగిన ఖమ్మం నగర యూనియన్ విస్తృత స్థాయి సమావేశంలో కొత్త సభ్యత్వాలను చేర్పించు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ నేటి నుంచి ఖమ్మం జిల్లాలో సభ్యత్వ నమోదుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని అన్నారు. నియోజకవర్గాల వారీగా ఆయా కేంద్రాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతాయని ప్రకటించారు. జిల్లా యూనియన్ బాధ్యుల సమక్షంలో జరిగే కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున యూనియన్ సభ్యత్వాలను స్వీకరించాలని కోరారు. ప్రతి సభ్యుడు రూ. 200లు చెల్లించాలని సూచించారు. సభ్యత్వ నమోదు పూర్తయిన తర్వాత నవంబర్ రెండవ వారం నుంచి నియోజకవర్గాల వారీగా కమిటీల ఎన్నిక ఉంటుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలు, హక్కులు, సౌకర్యాల కోసం పాటుపడే యూనియన్ ఒక్క టీయూడబ్ల్యూజే మాత్రమేనని ఆయన పునరుద్ఘాటించారు. భవిష్యత్‌లో జర్నలిస్టులకు మరింత మేలు జరగాలంటే టీయూడబ్ల్యూజే యూనియన్‌ను బలోపేతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు నాయకుల చేతుల మీదుగా సభ్యత్వాలు స్వీకరించారు. సమావేశంలో టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇస్మాయిల్, నాయకులు బొల్ల శ్రీనివాస్, వి. సాంబశివరావు, రామకృష్ణ, గుద్దేటి రమేష్‌బాబు, కోటేశ్వరరావు, రజినీకాంత్, రామిశెట్టి విజేత కొరకొప్పుల రాంబాబు, రాఘవ, మందాటి వెంకటరమణ, కొత్త యాకేష్, ఆడెపు ఉపేందర్, బెల్లంకొండ రాజేంద్రప్రసాద్, చక్రవర్తి, మందుల వెంకటేశ్వర్లు, కెవి, జగదీష్, వీడియో జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు చెరుకూరి నాగరాజు, ఫోటో జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు రాధారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## గోళ్ళపాడు ఛానల్ ఆధునీకరణ పనులను పరిశీలన

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :**



ఖమ్మం నగర అభివృద్ధిలో భాగంగా బుధవారం త్రీటౌన్ ప్రాంతంలో కొనసాగుతున్న గోళ్ళపాడు ఛానల్ ఆధునీకరణ పనులను మేయర్ పునుకొల్లు నీరజ మున్సిపల్ కమిషనర్ ఆదర్ ్శ సురభితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అసంపూర్తిగా ఉన్న పనుల వేగం పెంచాలని ఆదేశించారు. నిర్ధేశించిన ప్లాన్ ప్రకారం ఆయా ఫౌంటెన్ ఓపెన్ జిమ్, చిల్డ్రన్ ఆట పరికరాలు ఏర్పాటు పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందించాలని అన్నారు. మురికి నీటి డ్రెయిన్స్‌పైన అండర్ గ్రౌండ్ డ్రయినెజీపైన మాన్‌హోల్స్ పనులు పూర్తి చేయాలని పనుల్లో నాణ్యాత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రకాష్ నగర్, శ్రీనివాస నగర్, ఎఎంసీ మార్కెట్, పంపింగ్‌వెల్‌రోడ్, రంగనాయకుల గుట్ట, దర్గా, సుందరయ్య పార్కు, కాల్వఒడ్డు, ట్రంక్ రోడ్‌లో గల వీది వ్యాపారాల సముదాయల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, ఏసీపీ వసుందరి, డీఈలు, ఏఈలు అధికారులు పాల్గొన్నారు.



## దరఖాస్తు చేసుకున్న అభ్యర్ధులకు సకాలంలో ధృవపత్రాలు అందించాలి

**ఖమ్మం, నవంబర్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించబోవు పోలీసు ఉద్యోగ నియామకాల్లో పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్ధులకు నివాస దృవీకరణ, నాన్ క్రిమిలేయర్ దృవపత్రాలు పొందడంలో సమస్యలు ఎదురవుతున్నాయని సమస్యలు లేకుండా అభ్యర్ధులకు దృవపత్రాలు మంజూరు చేయాలని సిపిఐ ఖమ్మం నగర సమితి కార్యదర్శి షేక్ జానిమియా ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం సిపిఐ ఖమ్మం నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మ అర్బన్ తహశీల్దార్ యం.శైలజకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జానిమియా మాట్లాడుతూ పోలీసులు ఉద్యోగ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్ధులు దరఖాస్తు చేసుకున్న వారికి ఆంక్షలు లేకుండా అందించాలని కోరారు. పోలీసు నియామకాలోలన బోర్డులో ప్రత్యేకంగా రెండవ పార్ట్‌నకు దరఖాస్తు చేయాలన్న నిబంధన నేపథ్యంలో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు మధ్యలో గుర్తింపు లేనటువంటి పాఠశాలల్లో చదువుఉన్న అభ్యర్ధులకు తహశీల్దార్ కార్యాలయం నుండి నివాస దృవీకరణపత్రం మంజూరు చేసేటప్పుడు అభ్యర్ధులు తెలిపిన విదంగా నాన్ క్రిమిలేయర్ పత్రాల కోసం బీసీ అభ్యర్ధులు దరఖాస్తు చేసుకున్నారు. నాన్ క్రిమిలేయర్ పత్రాన్ని వెబ్‌సైట్ నందు పొందుపర్చాల్సి ఉంటుందని ఇందుకోసం అభ్యర్ధులను తహశీల్దార్ కార్యాలయం చుట్టూ రోజుల తరబడి తిప్పవద్దన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఐ ఖమ్మం నగర సమితి కార్యవర్గ సభ్యులు మందా వెంకటేశ్వర్లు, త్రీటౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్, నగర కార్యవర్య సభ్యులు భూక్యా రవీందర్, నాయకులు అశోక్, లింగయ్య, రమేష్, శ్రీశైలం, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్ధులకు మెహంది వర్క్‌షాప్

**ఖమ్మం,నవంబర్ 2 ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల మహిళా సాధికారత విభాగం, ఇంటర్నేషనల్ కంప్లైంట్స్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం 60 మంది విద్యార్ధునులక ు మెహంది డిజైన్లపై మూడు రోజుల వర్క్‌షాపును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మెహ్మద్ జాకీరుల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్ధులను ఆర్ధిక స్వావలంబనకు చదువుతో పాటు ఉపాధి పొందడానికి ఈ వర్క్‌షాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ సమన్వయకర్త డాక్టర్ జె.అనురాధ, ఐసిసి సమన్వయకర్త డి.సుజాత, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ రమా సత్యవతి, కెయు పాలకమండలి సభ్యులు డాక్టర్ సీతారాం, విద్యార్ధునులు పాల్గొన్నారు.

## బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

**స్తంభాద్రి,నవంబర్ 2 ప్రభాతవార్త:**



బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా దోనోజు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా ముదాం శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగరంలో జరిగిన 13వ ముగింపు సమావేశంలో వీరితో పాటు మరో 13 మంది ఆఫీస్ బేరర్స్, 32 మంది కమిటీ సభ్యులతో కలిపి 45 మందిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంక టేశ్వరరావు, నాయకులు పెరుమాళ్ళపల్లి మోహన్‌రావు, అమరబోయిన లింగయ్య, బి.వీరబాబు, షేక్ జమాల్, ఎర్రా మల్లికార్జున్, బుచ్చాల వెంకటేశ్వర్లు, మేడికొండ నాగేశ్వరరావు, వశపొంగు వీరన్న, పగిడికత్తుల నాగేశ్వరరావు, టిఎస్ కళ్యాణ్‌ను అభినందించారు.




## ఈనెల 10న అప్రెంటీస్‌షిప్ మేళా

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్2:

ఈ నెల 10న హైదరాబాద్‌లో బోర్డ్‌ఆఫ్‌అప్రెంటీస్ ట్రైనింగ్ చెన్నై వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్, డిప్లొమా యువతకు అప్రెంటీస్‌షిప్ మేళా నిర్వహించడం జరుగుతుందని మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2019 నుంచి 2022 సంవత్సరంలో పాసైన అభ్యర్థులు మాత్రమే అర్హులుగా నిర్వహించబడే అప్రెంటీస్‌షిప్ మేళాలలో తగిన అర్హత ఉన్న మణుగూరు ఏరియాలోని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, ప్రాజెక్టు ప్రభావిత, పునరావాస గ్రామాల యువతకు ఈ నెల 10న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు హైదరాబాద్ నవాబ్ షాహ్ ఆలం ఖాన్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అప్రెంటీస్‌షిప్ మేళాకు ధరఖాస్తు చేసుకునేందుకు, సంబంధించిన పూర్తివివరాల కొరకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. బీవోఏటీ-ఎస్ఆర్‌పీ.కామ్ వెబ్‌సైట్ సందర్శించవచ్చునని ఆయన తెలిపారు.

## పెనాల్టీల మార్పు నిర్ణయంపై ఐఎఫ్‌టీయూ హర్షం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్2:




సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పెనాల్టీల మార్పు నిర్ణయంపై ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఆయన బుధవారం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ.. పూర్తిగా పెనాల్టీలను రద్దుచేయాలన్నారు. హక్కుల సాధనకై సమ్మె కాలంలో విధులకు గైర్హాజరైన కాంట్రాక్టు కార్మికుల పెనాల్టీలను రద్దుచేయాలన్నారు. ఐఎఫ్‌టీయూ విజ్ఞప్తుల నేపథ్యంలో సింగరేణి సంస్థ యాజమాన్యం పెనాల్టీలు విధించడంలో మార్పులు చేసి సర్క్యులర్ జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్, కార్మికులు సంజీవ్, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, ఆనంద్, ఉప్పలయ్య, భద్రం, రాజేంద్రబాబు, నివాస్, రాజు, లక్ష్మణ్, నాగమణి, సీత, ముత్తమ్మ, ఎల్లమ్మ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న నవీన్ బాబు

పినపాక ప్రభాతవార్త:

నియోజకవర్గ పరిధిలో ఎవ్వరికి ఎటువంటి ఆపద వచ్చినా నేనున్నాను అంటూ సహాయ సహకారాలు అందిస్తున్న సామాజిక కార్యకర్త మణుగూరు పట్టణానికి చెందిన నవీన్ బాబు మరొకసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని ఎల్లి రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రిపోర్టర్ కొప్పుల సంపత్ ఇటీవలే మరణించగా విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త నవీన్ బాబు బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించి మృతుని కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు నవీన్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, నవీన్ బాబు సైన్యం పాల్గొన్నారు.



# ఈ నెలలో రోజుకు కనీసం 2.20లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా జరపాలి

- నైనీ, వీకే-7 ఓపెన్‌కాస్ట్ గనుల నుంచి ఉత్పత్తిని సత్వరమే ప్రారంభించాలి
- కొత్త ఓబీ కాంట్రాక్టర్లతో పనులు తక్షణమే ప్రారంభించాలి
- వీడియోకాన్ఫరెన్స్‌లో అన్నిఏరియాల జీఎంలతో సంస్థ చైర్మన్ అండ్ ఎండీ ఎస్.శ్రీధర్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్2:




సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో 700లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో ప్రస్తుత గనుల్లో ఉత్పత్తి లక్ష్యాలు సాధించడంతోపాటు కొత్తగా తలపెట్టిన నైనీ బొగ్గు బ్లాకు(ఒడిశా), వీకే-7 ఓపెన్‌కాస్ట్ గనుల నుంచి తక్షణమే ఉత్పత్తిని ప్రారంభించాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ ఎండీ ఎన్.శ్రీధర్ అన్నారు. ఆయన బుధవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో ఉత్పత్తిపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించి లక్ష్యాలను నిర్దేశించారు. సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా 700లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అంతే పరిమాణంలో బొగ్గు రవాణా జరపాలని నిర్ణయించుకున్నప్పటికీ, ఈ ఏడాది జూన్ నుంచి అక్టోబర్ వరకు కురిసిన భారీవర్షాల కారణంగా నెలవారీ లక్ష్యాల సాధనలో కాస్త వెనుకబడి ఉన్నామని, దీనిని అధిగమిస్తూ రోజుకు కనీసం 2.20లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అంతే పరిమాణంలో బొగ్గు రవాణా జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడు వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఏరియాల జనరల్ మేనేజర్లు సంబంధిత గనుల అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి నిర్థిష్టమైన ప్రణాళికతో లక్ష్యాలు సాధించేలా చూడాలని స్పష్టం చేశారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ప్రస్తుతం కొంత వెనుకబడి ఉన్న కొత్తగూడెం, భూపాలపల్లి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలు తక్షణమే మరింత పుంజుకొని ముందుకు సాగాలన్నారు. నేడు థర్మల్ విద్యుత్ కేంద్రాలు, ఇతర పరిశ్రమల నుంచి బొగ్గుకు అధిక డిమాండ్ వస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శ్రీరాంపూర్ ఓసీ, భూపాలపల్లిలోని కేటీకే ఓసీ, కొత్తగూడెం ఏరియాలోని జేవీఆర్ ఓసీ-2 గనులకు సంబంధించి కొత్త ఓబీ కాంట్రాక్టులను ఖరారు చేశామని, కనుక తక్షణమే అక్కడ ఓబీ పనులు ప్రారంభమయ్యేలా ఏరియా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొత్తం మీద సింగరేణి వ్యాప్తంగా ఉన్న అధికారులు, కార్మికులు కలిసి సమిష్టిగా కృషిచేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను విధిగా సాధించాలని కోరారు. ఈ వీడియోకాన్ఫిరెన్స్ సమావేశంలో డైరెక్టర్(ఆపరేషన్, పా) ఎస్.చంద్రశేఖర్, డైరెక్టర్ (ఈఅండ్ఎం, ఫైనాన్స్) డి.సత్య నారాయణరావు, అడ్వైజర్(మైనింగ్) డి.ఎన్. ప్రసాద్, అడ్వైజర్(ఫారెస్ట్రీ) సురేంద్రపాండే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జె.ఆల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) కె.సూర్యనారాయణ, జీఎం(సీపీపీ) సీహెచ్.నర్సింహారావు, జీఎం(మార్కెటింగ్) ఎం.సురేష్, కార్పోరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## బీటీపీఎస్ కార్మికులకు షిఫ్ట్ అలవెన్సులు మంజూరు చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్2:



భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)లో పనిచేస్తున్న ఉద్యోగులకు షిఫ్ట్ అలవెన్సులు మంజూరుచేయాలని కార్మికసంఘం-1535 రాష్ట్ర అధ్యక్షులు ఎంఏ.వజీర్ డిమాండ్ చేశారు. ఆయన బుధవారం బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్నను కలిసి కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మికుల సీనియార్టీ జాబితా తయారుచేసి పదోన్నతులు కల్పించాలన్నారు. ఖర్మాగారంలో అదనపు వోఅండ్ఎం పోస్టులను మంజూరుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెంట్రల్ కార్యదర్శి బి.రాధాకృష్ణ, బీటీపీఎస్ రిజనల్ అధ్యక్ష, కార్యదర్శులు వెలదండి ప్రసాద్, ఎం.రాజమనోహర్, వెంకటేశ్వర్లు, శంకరమణి, సిద్దెల హుస్సేన్, శ్రీధర్, సాంబయ్య, బి.ప్రసాద్, ధనయ్య, రాంబాబు, శేఖర్, శివ, రంజిత్, విజయ్, రమాదేవి, జానీబేగం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్యపరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్2:

మణుగూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీ లంకమల్లారం నందు బుధవారం హెల్త్‌క్యాంప్ ఏర్పాటుచేసి విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ పావని విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, తాగునీటి శుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, సుమ, విజయ, శైలజ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పాత్రికేయులు

పినపాక ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి పంచాయతీ చెందిన రిపోర్టర్ కొప్పుల సంపత్ ఇటీవల కాలంలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన విధితమే. సంపత్ మరణంతో భార్య, పిల్లలు ఆర్థికంగా ఇబ్బందులు పడడం చూసి మండలంలోని సాటి రిపోర్టర్లు ఆయిన సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు మృతుని కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయన్ని బుధవారం అందజేశారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే సహాయం చేయడానికి ముందుకు వస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగారెడ్డి, ఉపాధ్యక్షుడు బోడ లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, నిట్ట వెంకటేశ్వర్లు, కొంపెల్లి నాగేష్, గొడిశాల చంద్రం, కన్నె రమేష్, మల్లయ్య, తోకల శంకరయ్య, సత్రపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

**-మండల బిఆర్ఎస్ పార్టీ ఆర్థిక సాయం**

అదే విధంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు రూ.5వేలు ఆర్థిక సహాయన్ని బుధవారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నుపా నాగభూషణం, పిఏసిఏస్ ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు సేవలతోనే సంతృప్తి

### తండ్రి సంవత్సరికంలో వృద్ధాశ్రమంలో అన్నదానం

మణుగూరు రూరల్,నవంబర్ 02 ప్రభాతవార్త:

పోయినోళ్ళు అందరూ మంచోళ్ళు ఉన్నోళ్లు పోయినోళ్లను గుర్తుకునే పర్వం పితృపక్షం. బుధవారం రోజున మణుగూరు సుందరయ్యనగర్‌కు చెందిన తేజావత్ సురేష్ తన తండ్రి తేజావత్ లక్ష్మణ్ సంవత్సరికం అమ్మనాన్న వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రోజురోజుకు మానవతా విలువలు మంటగలుస్తున్నా ఈ రోజుల్లో ఎవరిపై ఆదారపడకుండా తాను కష్టపడి సంపాధించిన డబ్బులతో తన తండ్రి సంవత్సరికం వృద్ధాశ్రమంలో చేసుకోవడం ఎంతో సంతృప్తిగా ఉందని తన తండ్రి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కోరారు. అయినవారి ఆదరణకు నోచుకొని ఎంతోమంది వృద్ధులను చేరదీసి ఆశ్రయం కల్పించి,ఆసరాగా నిలుస్తున్న అమ్మనాన్న వృద్ధాశ్రమ నిర్వాహకులు తారా ప్రసాద్ సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తేజావత్ స్వాతి,అజ్మీరా నిర్మల, వశ్రాం, జానకి, సరిత,నాగమణి,రషీద్,మున్నా తదితరులు పాల్గొన్నారు.




# 10న ఇల్లెందులో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఈనెల 10న ఇల్లెందు పట్టణంలోని న్యూడెమోక్రసీ కార్యాలయం ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో ప్రగతిశీల మోటార్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటేటి నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఇప్పు కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మోటార్ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, చట్టబద్ధమైన హక్కులు సౌకర్యాలు



కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాసభలో మోటార్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ పోరాట కర్తవ్యాలను రూపొందించడం జరగుతుందని, జిల్లా నూతన కమిటీ ఎన్నుకోవడం ఉంటుందన్నారు. జిల్లాలోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశం జిల్లా అధ్యక్షుడు నరాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరగగా, జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, నాయకులు ఎస్కే యాకూబ్, మోత్కూరి మల్లికార్జునరావు, పల్లి సుధాకర్, నూనేశ్వరరావు, అక్బర్, రామారావు, రమేష్, నరసయ్య, రేసు అంజయ్య, కృష్ణ పాల్గొన్నారు.

## బీసీ కమీషన్ ఛైర్మన్‌కు సన్మానం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర మున్నూరుకాపు నాయకులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. రాష్ట్ర బీసీ, మున్నూరుకాపు నాయకులు మిర్యాల చంద్రమోహన్ శాలువా కప్పి, పూలబొకే అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేయాలని చంద్రమోహన్ కోరారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు పొందిన నవీన

**టేకులపల్లి (ఇల్లెందు), ప్రభాతవార్త :**



టేకులపల్లి మండలం కొత్తతండా కు చెందిన భూక్య దేవా కూతురు భూక్య నవీనకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉచిత వైద్య సీటు లభ్యమైంది. సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య విస్తరణాధికారిగా పనిచేస్తున్న భూక్య నవీన మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉచితంగా వైద్య విద్యనభ్యసించేందుకు ప్రతిభావంతుల కోటాలో సీటు వచ్చింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విరుగు నరేష్, డాక్టర్ విద్యాసాగర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సీతమ్మ, డీపీఎమ్‌వో గన్యా, అప్తాల్మిక్ ఆఫీసర్ భద్రు, సబ్ యూనిట్ అధికారి హరికృష్ణలు నవీనను అభినందించారు. నవీన పదో తరగతిలో 10 జీపీఏ పాయింట్లు సాధించగా, ఇంటర్లో 1000కి 980 మార్కులు సాధించి మెడికల్ సీట్ కొరకు ఖమ్మంలోని డాక్టర్స్ అకాడమీలో కోచింగ్ తీసుకొని ఎస్టీ విభాగంలో 84 ర్యాంకుని సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

**టేకులపల్లి (ఇల్లెందు), ప్రభాతవార్త:**



గత నెల 4వ తేదీన పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ బుధవారం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో మృతి చెందిన విద్యార్థి సంఘటన ఇది.. టేకులపల్లి మండలం లచ్చాతండాకు చెందిన గుగులోత్ భద్రు, జ్యోతి దంపతుల కుమారుడు సాయి (16) ఐటీఐ చదువుతున్నాడు. అక్టోబర్ 4న మనస్థాపంతో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు కొత్తగూడెం వైద్యశాలలో చికిత్స చేయించగా, ఆరోగ్యం కుదుట పడక పోవడంతో అక్కడి నుంచి ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని ఎంజీఎం హాస్పత్రికి తరలించగా, గత నెలరోజులుగా చికిత్స పొందినా ఆరోగ్యం కుదుట పడలేదు. చివరకు బుధవారం మృతి చెందినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది.

## అమరవీరుల ఆశయ సాధనకు పోరాడాలి




**ఇల్లెందు, ప్రభాతవార్త :** భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం అసువులు బాసిన అమరవీరుల ఆశయాల సాధనకై పోరాడాలని న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం ఇల్లెందుపట్టణ పరిధిలోని సత్యనారాయణపురంలో అమరవీరుల వర్ధంతి సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పీడిత ప్రజలకు రాజ్యాధికారం రావాలని నూతన ప్రజాస్వామ్య విప్లవ లక్ష్యసాధనకు ప్రతిఘటన ఉద్యమంలో ఎంతో మంది నాయకులు, కార్యకర్తలు తమ విలువైన ప్రాణాలను బలిదానం చేశారని అన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కొక్కు సారంగపాణి, నాయకులు రాసాల లింగం, జి.వెంకటనర్సయ్య, మండల వెంకన్న, కొరస రమేష్, నాగమణి, జనార్ధన్, వీరన్న, గోపి, ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## నిజాంపేటలో న్యాయచైతన్య సదస్సు నిర్వహణ




**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు మండలం నిజాంపేట గ్రామంలో బుధవారం న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. న్యాయచైతన్య సదస్సులో ఇల్లెందు కోర్టు న్యాయమూర్తి ముఖేష్ పలు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఉమామహేశ్వరరావు, కీర్తి కార్తీక్, స్థానిక సర్పంచి కౌసల్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## డ్రోన్ పరికరంతో వరి పొలాల్లో రైతులు మందు పిచికారి



**కామేపల్లి, నవంబర్ 2 (ప్రభాతవార్త):** కొమ్మినేపల్లిలో రైతు మేకపోతుల నరేష్ వరి పొలంలో డ్రోన్ పరికరంతో బుధవారం మందు పిచికారి చేశారు. చింతకాని మండలంలో దళితబంధు పథకం క్రింద గొడ్డగుడ్ల వినయ్‌కు మంజూరైన డ్రోన్ పరికరము ను రైతులు అద్దెకు తెప్పించుకుని పంట పొలాలకు పురుగు మందులను పిచికారి చేశారు. పిచికారి ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఏవో బి.తారాదేవి పరిశీలించారు.

– **డ్రోన్ వలన ఉపయోగాలు....** డ్రోన్ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాలలో పురుగు మందులను పిచికారి చేసుకోవచ్చునని, పురుగుమందుల పిచికారి చేసేటప్పుడు రైతులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని, కూలీల కొరత ఉన్న సమయంలో ఇటువంటి పరికరాలను ఉపయోగించి పురుగు మందుల పిచికారి చేసుకోవచ్చునని, ఒక గంటలో 10ఎకరాల పొలానికి పురుగు మందును పిచికారి చేసుకోవచ్చునని ,10నిమిషాలలో 2ఎకరాలకు స్ప్రే చేస్తున్నందున చుట్టు పక్క రైతులందరూ చూసి సమాచారాన్ని అడిగి తెలుసుకుంటున్నారన్నారు. రైతులు బత్తిరి నరేష్, సూతగాని మల్లయ్య, తిరుమకొండ బాబు, పాటి వెంకటేశ్వర్లు, శివ, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుత చల్లటి వాతావరణం వరిలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. కావున నివారణకు ట్రైసైక్లోజోల్+మాంకోజెబ్ 2.5గ్రాము లేదా ఐసోప్రొథయోలేన్ 1.5మి.లీ లేదా కాసుగామైసిన్ 2.5మిల్లి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. దోమ పోటు నివారణకు తొలిదశలో ఎసిపేట్ 1.5గ్రాములు, ఉధృతి ఎక్కువగా ఉంటే డైనోటెప్యు రాన్ 0.4గ్రాములు లేదా బ్యూప్రొఫెజిన్ 1.6మిల్లి లేదా పైమెట్రోజైన్ 0.6గ్రాము లేదా ట్రైఫ్లూమెజోపైరిమ్ 0.485మిల్లి లీటరు కలిపి పిచికారి చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బి తారాదేవి రైతులను కోరారు.

## కల్వర్టు దెబ్బతినడంతో అన్నదాతల అష్టకష్టాలు

**కామేపల్లి, నవంబర్ 2 (ప్రభాతవార్త):** ఊట్కూరు గ్రామంలో పంట కాల్వపై చెరువుకు వెళ్ళే దారిలో నిర్మించిన కల్వర్టు దెబ్బతిని ప్రమాదభరితంగా ఉండటంతో భయాందోళన చెందుతున్నారు. నిత్యం రైతులు పంట పొలాలకు వెళ్ళే ప్రధాన రహదారిలో పంటకాల్వపై నిర్మించిన కల్వర్టు సగానికి పైగా దెబ్బతిని కూలిపోయింది మరమ్మత్తులు చేపట్టకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో రైతులు గాయాలతో ఆస్పత్రి పాలౌతున్నారు. అధికారులు దృష్టి సారించి మరమ్మత్తులు నిర్వహించాలని కోరుతున్నారు.

## జీవన్ ప్రమాణ్ ద్వారా మెడికల్ కార్డు రెన్యూవల్

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జీఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జీఎం ఎం.షాలేమురాజు మట్లాడుతూ సింగరేణి ఎస్సీ డబ్ల్యూయే రిటైర్డ్ ఉద్యోగులకు సీపీఆర్ఎంఎస్ స్కీం కింద మెడికల్ కార్డు కలిగిన వారు ఈ ఏడాది నుంచి తమ యొక్క లైఫ్‌సర్టిఫికెట్లను డిసెంబర్ నెలలో కాకుండా నవంబర్ నెలలోనే నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ ఏడాది నుంచి ఇట్టి లైఫ్ సర్టిఫికెట్లను జీవన్ ప్రమాణ్ ద్వారా సంబంధిత మీసేవల్లో నమోదు చేసుకునే అవకాశాన్ని యాజమాన్యం కల్పించిందని తెలిపారు. సంబంధిత మాజీ ఉద్యోగులు తమ యొక్క భార్య, భర్తకు సంబంధించిన లైఫ్ సర్టిఫికెట్లను జీవన్ ప్రమాణ్ ద్వారా నమోదు చేసుకునే అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. దీనికి సంబంధించిన వివరాలను దగ్గరలోని సింగరేణి జీఎం కార్యాలయంలోని ఏటీబీ సెల్, గనులు, డిపార్ట్‌మెంట్‌లలో సంప్రదించ వచ్చన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిని మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు బుధవారం సందర్శించారు. ఆస్పత్రిలో జరగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. పరిశుభ్రంగా ఉంచేందుకు తమవంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## డైలీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**టేకులపల్లి (ఇల్లెందు), ప్రభాతవార్త :** గిరిజన సంక్షేమ శాఖ డైలీ వేజ్‌వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ నాయకులు గుగులోత్ రాంచందర్, సీపీఐ ఎంఎల్ పార్టీ బానోత్ ఊక్లాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులపల్లి మండలం కోయగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాల ఎదురుగా సమ్మె చేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు బుధవారం మద్దతుగా సంఘీభావం ప్రకటించారు. న్యాయమైన సమస్యల్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకొని వారిని రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో ఉన్న డైలీవేజ్ వర్కర్లు దరావత్ శ్రీను, దరావత్ వెంకట్రాం, దనసరి ఎర్రమ్మ, ధరలక్ష్మి, పూనెం లాలమ్మ, గరిక నాగులు, చింతా సంపత్‌లకు తమ మద్దతు ప్రకటించారు.

# ఆధార్ నవీకరణ తప్పనిసరి






**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:**
భారత దేశ ప్రజలందరికి ఒకే గుర్తింపును కల్పించాలనే సదుద్దేశ్యంతో పలు రకాల సంక్షేమ పథకాలకు అనుసంధానం ఏర్పాటు రూపొందించబడినదే ఆధార్‌కార్డు. అలాంటి ఆధార్‌కార్డులు ఇప్పుడు అందరివద్ద అందుబాటులో ఉన్నాయి. కాని వీటి అప్‌డేషన్ అనగా చిరునామాలు బయోమెట్రికల్ మార్పు చేర్పులు, ఫొటోల మార్పులు వంటి వాటిని సమగ్రంగా రూపొందించుకునేందుకు అప్‌డేషన్ తప్పనిసరి అంటూ ఆదేశాలు జారీ చేశారు. 2010 సెప్టెంబర్ 29న మొదలైన ఈ ఆధార్ నమోదు ప్రక్రియ ఇప్పుడు సుమారు 100కోట్లకు పైగా పూర్తిచేసుకుంది. కాని వీటన్నింటిలో ఎన్నో మార్పుచేర్పులు అవసరమైన నేపథ్యంలో ఆధార్‌కార్డును అప్‌డేట్ చేసుకోవాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలును జారీ చేసింది. ఆహారం, పోషణ, ప్రజా పంపిణీ వ్యవస్థ, సమగ్ర పిల్లల అభివృద్ధి పథకం, ఉద్యోగం, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, సర్వశిక్షా అభియాన్, ఆరోగ్య పరిరక్షణ, భీమా యోజన, జనశ్రీ భీమా యోజన, ఆమ్ ఆద్మీ వంటి కీలక పథకాల అములతో పాటు అనేక రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఈ ఆధార్ కార్డు అతి కీలకమైనది. ఒకేదేశం ఒకే కార్డు అన్న చందానా జీవన ఎా ల బ.´ృ ం సులభతరం చేసేందుకు దాదాపు 100 ప్రభుత్వ పథకాలకు కీలకమన ఈ ఆధార్‌కార్డులు తప్పని సరిగా అప్‌డేట్ చేసుకోవాలని ఇటీవల కీలక ఆదేశాలు జారీ చేయడం జరిగింది. యుఐడిఎఐల ఆదేశాల మేరకు 2015 కంటే ముందు ఆధార్ కార్డు పొందిన ప్రతీ ఒక్కరూ మరొక్క సారి తమ కార్డును నవీకరించుకోవాలని అప్‌డేషన్) సూచించారు. ఆధార్ కార్డు ఆధారంగా కొనసాగుతున్న సేవలకు భవిష్యత్ కాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ఈ అప్‌డేషన్ తప్పనిసరి అని అంటున్నారు.

**ఎవరెవరు. ఎక్కడెక్కడ. నవీకరించుకోవాలి:**
18 సంవత్సరాలు పైబడిన వారు స్థానికంగా ఏర్పాటు చేయబడ్డ ఈ సేవా కేంద్రాల్లో ప్రస్తుత చిరునామా మార్పుచేర్పులు చేయవల్సిన అంశాలను దృవీకరించాల్సిన అధికారి ద్వారా లేదా స్థానిక సర్పంచ్ ద్వారా కేటాయించబడిన దృవీకరణ పత్రాలను పూర్తిచేసి ఈ సేవా కేంద్రాల్లో తగిన రుసుము చెల్లించి ఈ సేవలను పొందవచ్చు. పూర్తి వివరాలకు దగ్గరలోని ఈసేవా కేంద్రాలకు సంప్రదించవల్సి ఉంటుంది.

**విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉచిత నమోదు కేంద్రాలు:**
యుఐడిఎఐ ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యాశాఖ సమన్వయ సహకారంతో మండల విద్యాశాఖ కార్యాలయాల్లో ఈ ఉచిత నమోదు కేంద్రాలను నిర్వహింపచేస్తుంది. 5 నుండి 18 ఏండ్లు కలిగిన వారంతా నూతన ఆధార్‌కార్డును పొందవచ్చునని అదే విధంగా బయోమెట్రిక్ నవీకరణ కూడా చేసుకోవచ్చునని అన్నారు. సంబంధిత అంగన్ వాడీ కేంద్రం లేదా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల లేదా కళాశాల యొక్క ప్రధాన అధ్యాపకుని సంతకంతో కేటాయించబడిన రెండు రకాల ఫారాలను పూర్తిచేసుకొని విద్యాశాఖ కార్యాల యాన్ని సంప్రదిస్తే వీరందరికి ఉచిత సేవలు అందజేయబడతాయి. జిల్లాలోనఇ చర్ల, పాల్వంచ, బూర్గంపాడు, పినపాక, మణుగూరు మండలాలు మినహా మిగితా అన్ని మండల విద్యావనరుల కేంద్రాల్లో ఈ ఆధార్ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు తెలుపుతున్నారు.




## ఐదవ రోజుకి చేరిన డైలీవేజ్ వర్కర్ల నిరసన



**దమ్మపేట రూరల్ ,నవంబర్2 ప్రభాతవార్త :**
గత ఐదు రోజులుగా ఆశ్రమ దినసరి వర్కర్లు చేస్తున్న నిరసన సమ్మెకు బుధవారం ఆదివాసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొర్సా వెంకటేష్ దొర సంఘీభావం ప్రకటించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆశ్రమ గిరిజన పాఠశాలలు, వసతి గృహాల దినసరి వర్కర్లు చేపట్టిన నిరసన నేటికి ఐదవరోజుకి చేరింది. ఈ నిరసన శిభిరం వద్ద వంటావార్పు చేపట్టారు. కార్మికులకు సంఘీభావం ప్రకటించిన ఆదివాసీ నాయకుడు వెంకట్ మాట్లాడుతూ ప్రతి వ్యవస్థలోనూ ఆదివాసీ కార్మికులు, బిడ్డలే అన్యాయానికి గురవుతున్నారని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఆశ్రమాలలో విద్యార్థులు అర్ధాకలితో ఇబ్బందులు పడుతున్నారని అవేధన చెందారు. నాయకపోడు సంఘం కార్యదర్శి గడ్డ వెంకటేష్ మాట్లాడుతూ దినసరి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలని , వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన కోర్కెలు తీరేంతవరకు దినసరి కూలీలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం వ్యక్తం చేస్తామన్నారు. కార్యక్రమంలో అంకంపాలెం, పార్కలగండి, పెద్దగొల్లగూడెం, దమ్మపేట, చీపురుగూడెం, కావడిగుండ్ల, అనంతారం, సున్నంబట్టి, తదితర గ్రామాలనుండి ఆశ్రమ వర్కర్లు పాల్గొన్నారు.

## హెల్త్ సబ్ సెంటర్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే

**దమ్మపేట, నవంబర్ 2 ప్రభాతవార్త:**



నూతనంగా నిర్మించిన ఎఎన్ఎం హెల్త్ సబ్ సెంటర్‌లను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. మండల పరిధిలోని నాగుపల్లిలో, పట్వారిగూడెం, వ ఋ ష్ట బ ం డ´ లో , గణేష్‌పాడులో, దమ్మపేటలలో నిర్మించిన ఎఎన్ఎం సబ్ సెంటర్‌లను బుధవారం ఆయన ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించేందుకు అనిన రకాల చర్యలు చేపడుతుందని అన్నారు. ప్రజారోగ్యమే లక్ష్యంగా వైద్యశాలల్లో మేలైన వసతుల కల్పన చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి దొడ్డాకుల రాజేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, దారా యుగంధర్, దొడ్డాకుల రాజేశ్వరావు, ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, యార్లగడ్డ బాబు, రమేష్, అబ్దుల్‌జిన్నా పాల్గొన్నారు.

## అమర వీరుల బాటలో పయనిద్దాం

**దమ్మపేట, నవంబర్ 2 ప్రభాతవార్త:**
ప్రజల కోసం తమ విలువైన ప్రాణాలను అర్పించిన అమరవీరుల ఆశయాలను సాదించుకొని వారి బాటలో పయనిద్దామని సిపిఐఎంఎల్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి అమర్లపూడి రాము పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని లింగాలపల్లి, గండుగలపల్లి, దురదపాడు, మొండివర్రె, చిల్లగుంపు గ్రామాల్లో అమర వీరుల సంస్మరణ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, జమీందారు వ్యతిరేక పోరాటం, విద్యార్థి యువజన మహిళ రంగాల పోరాటాలు జరిగాయన్నారు. ఈ పోరాటాలలో వందలాదిమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. ఆ అమరవీరుల ఆశయ సాధనలో ముందుకు సాగడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఊకే అప్పారావు, బండి ఆదినారాయణ, కాక వెంకటేష్, రమేష్, రాజు, వాడె జయ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 5వ రోజుకు చేరిన దినసరి ఉద్యోగుల సమ్మె



**దమ్మపేట, నవంబర్ 2 ప్రభాతవార్త:**
పలు డిమాండ్‌ల సాధనకై గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పనిచేస్తున్న దినసరి ఉద్యోగుల సమ్మె బుధవారం నాటికి 5వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో సమ్మె శిబిరాన్ని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కోర్స వెంకటేష్ దొర పరామర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దినసరి కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని, న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## జోడో యాత్రలో పాల్గొన్న సున్నం నాగమణి



**దమ్మపేట, నవంబర్ 2 ప్రభాతవార్త:**
కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ తలపెట్టిన జోడు యాత్రలో నియోజకవర్గ నాయకురాలు, టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి పాల్గొన్నారు. హైద్రాబాద్‌లోని శంషాబాద్ నుండి ఆరాంఘర్ వరకూ జరిగిన జోడు పాదయాత్రలో భాగంగా సున్నం నాగమణిని భట్టి విక్రమార్క రాహుల్ గాంధీకి పరిచయం చేశారు. ఈ క్రమంలో రాహుల్‌గాంధీతో కలిసి ఆమె పాదయాత్రలో పాల్గొన్నారు.

## రామాలయంలో కార్తీక పూజలు



**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల రామాలయంలో కార్తీమమాస ప్రత్యేక పూజలు విశేషంగా జరుగుతున్నాయి. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకొని ఆలయంలో భక్తబృందం ప్రతీరోజూ జ్యోతిర్లింగార్చన కార్యక్రమం, భజన కీర్తలను నిర్వహించారు. బుధవారం కూడా ఆలయంలో జ్యోతిర్లింగార్చన కార్యక్రమంను వైభవంగా జరిపారు. భక్తులు పలువురు పాల్గొని కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## పలు కేసుల్లో నిందితుడిపై పిడి యాక్ట్ నమోదు

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త:**



పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న వ్యక్తిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పిడి యాక్ట్ కేసు నమోదు చేసినట్లు సిఐ బి బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట పట్టణంలోని వడ్డెర బజార్‌కు చెందిన చల్లా దశరధుడు అనే వ్యక్తిపై పలు రకాల దొంగతనాల కేసులు నమోదు కాబడ్డాయి. ఈక్రమంలో అతన్ని అరెస్టుచేసి జైలుకు పంపించడం జరిగిందని ఇతనిపై దాదాపు 24 కేసులులో నిందితుడిగా ఉన్నాడని అన్నారు. పలు రకాల దొంగతనాలకు పాల్పడుతూ సమాజానికి ఇతని వలన ముప్పు ఉండటం వలన జిల్లా ఎస్పీ వినీత్, పాల్వంచ డిఎస్పీ సత్యనారాయణల సూచనల మేరకు దశరథుడిపై పిడియాక్ట్ కేసు నమోదు చేసి నిర్బంధంలో ఉంచడానికి హైద్రాబాద్ చర్లపల్లి జైలుకి తరలించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో సిఐ మాట్లాడుతూ సర్కిల్ పరిదిలోని అశ్వారావుపేట, దమ్మపేట మండలాల పరిధిలో ఎలాంటి దొంగతనాలకి పాల్పడిన, సహకరించినా, దొంగ సొత్తు స్వీకరించినా, గంజాయి వంటి మారక ద్రవ్యాలు వాడుతున్నా, రౌడీ ఇజం, గుండా ఇజం చేసినా, అవాంచనీయ సంఘటనల్లో పాలుపంచుకున్నా వారిపైనా క్రిమనల్ కేసులు నమోదు చేయడంతో పాటు పిడియాక్ట్ నమోదు చేస్తూ కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కావన ప్రజలు పోలీస్‌లకు సహకరించాలని సిఐ కోరారు.




# జోడోయాత్రకు తరలిన కాంగ్రెస్ నేతలు

**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 2**

రాహుల గాంధీ జోడో యాత్రకు బుధవారం పలు గ్రామపంచాయతీల నుండి మండల కాంగ్రెస్ నేతలు హైదరాబాద్ బయల్దేరి వెళ్లారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరి ఆదేశానుసారం వైరా నియోజకవర్గ నాయకులు దారావత్ రామ్మూర్తి నాయక్ నాయకత్వంలో టిపిసిసి సభ్యులు దారావత్ భద్రునాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ ఆద్వర్యలో పది వాహనాల్లో హైదరాబాద్ తరలివెళ్లారు. సింగరేణి మండలంలో 41 గ్రామ పంచాయతీల నుండి



పది వాహనాల్లో 150 మంది కాంగ్రెస్ నేతలు వెళ్లారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలలో నేటి ప్రబుత్వాల పనితీరుపై విసుగు చెందారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. దేశ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పాలన కొనసాగితే కార్పోరేట్ శక్తుల బలోపేతం కోసం నేటి ప్రభుత్వాలు పనిచస్తున్నాయని విమర్శించారు. జోడోయాత్రకు బయల్దేరిన వారిలో మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు కారేపల్లి టౌన్ అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు, ఐఎన్‌టియుసి డోలమైట్ మైన్ నాయకులు శ్రీరాములు,జమిడి నరసింహారావు, ఓం ప్రకాష్, బాబూరావు, గుండ్ల జగన్నాదం, బూక్యా భద్రు, ఆవుల వెంకటేశ్వర్లు, వీరన్న,తారాచంద,వాసు,నాగేశ్వరరావు, జోగులు నాయక్,లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, లాల్‌సింగ , ప్రవీణ్, నవీన్,గాంధీ,పిల్లలమర్రి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలి

**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 2**

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని బాగ్యనగర్‌తండా సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్ అన్నారు. బాగ్యనగర్‌తండా పంచాయతీలో బుధవారం స్తానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించే క్రమంలో ప్రబుత్వం మన ఊరు-మన బడి పథకం కింద



పూర్తిస్తాయిలో వసతులు సమకూరుస్తుందన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు బోధించటం జరుగుతుందని ఈ విషయాన్ని తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలన్నారు. ప్రవేటు పాఠశాలల్లో అదిక పీజులు బారంగా మారుతున్న తరుణంలో ప్రభుత్వం వేలాది రూపాయలు వ్యయం చేసి ప్రభుత్వ పాఠశాలలను నడుపుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు వివిద రంగాలలో ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాదా ్యయులు హీరాలాల , ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ చేరుకున్న కాంగ్రేస్ శ్రేణులు

**వైరా,నవంబర్02,ప్రభాతవార్త:**

ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధి నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రలో భాగంగా హైదరాబాద్ చేరుకున్న రాహుల్‌గాంధి యాత్రలో పాల్గొనుటకు మాజీ కేంద్ర మంత్రివర్యులు రేణుకాచౌదరి నాయకత్వంలో వైరా మున్సిపాలిటీ పరిధిలో వైరా నియోజకవర్గస్తాయి నుండి కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, టిపిసిసి మెంబర్ ధారావవత్



రామ్మూర్తినాయక్ నాయకత్వంలో పెద్ద ఎత్తున హైదరాబాద్ తరలివెళ్లారు. నేడు రాహుల్ నిర్వహిస్తున్న జోడో యాత్రలో వైరా నియోజకవర్గ కాంగ్రేస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు రేచర్ల నాగేశ్వరరావు, కట్ల నాగరాజు, రేచర్ల రాముడు, గుత్తికొండ వీరబాబు, తాండ్ర సైదులు, రేచ్ల పుల్లయ్య, కంభంపాటి సత్యనారాయణ, దగ్గుపాటి రవి, గుత్తికొండ సుదర్శన్, యామాల భాస్కర్, వైరా మత్స్యశాఖ సొసైటి డైరెక్టర్ గుడిమళ్ళ రత్తయ్య, అంబడిపూడి నాగరాజు, అరికట్ల వినయ్, రేచర్ల రాము, బండ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో స్పెషల్ డ్రైవ్‌ను తనిఖీ చేసిన చైర్మన్ జైపాల్

**వైరా,నవంబర్02,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలో గల 1,20 వార్డుల్లో జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం స్పెషల్ డ్రైవ్ సిబ్బందికి సూచనలు ఏశారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని రోడ్లు శుభ్రంగా ఉండాలని సిబ్బందికి రఘు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ అనిత, 20వ



వార్డు కౌన్సిలర్ లక్ష్మీబాయ్, 1వ వార్డు తెరాస నాయకులు మరికంటి శివ, మున్సిపాలిటీ సిబ్బంది, పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వైరా నాయిని బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ

**వైరా,నవంబర్02,ప్రభాతవార్త:**



వైరా మున్సిపాలిటీ పరిధిలో నాయిని బ్రాహ్మణ సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు ఆధ్వరనయంలో అధ్యక్షులుగా కుదురుపాక దర్గయ్య, ఉపాధ్యక్షులుగా రాచమళ్ళ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా గజ్జల రామకృష్ణ, కోశాధికారిగా గజ్జల నర్సింహారావు, గౌరవ అధ్యక్షులుగా దేవరకొండ కృష్ణ, కమిటీ సభ్యులుగా ఉబ్బనపల్లి సాయి, మంచికంటి అప్పారావు, కేతవరపు నారాయణ, మురళీకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## గర్భిణీలు వైద్య పరీక్షలు చేయించుకోవాలి



**కామేపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త:**

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ అన్నారు.స్ధానిక అంగన్‌వాడి కేంద్రంలో బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారానికి సంబంధించిన కోడిగుడ్లు, పాలు, బాలమృతం ఫ్యాకెట్లను బుధవారం అందజేశారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఐసిడిఎస్ సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం చంద్రిక, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, టీచర్లు జానకి,నాగ బసవమ్మ,పద్మ పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలాధారుల ప్రత్యేక పూజలు



**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 2**

సింగరేణి కారేపల్లిలో గల సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప పీఠం వద్ద బుధవారం అయ్యప్ప మాలాధారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత బక్తిశ్రద్దలతో వేదపండితులు నాగసాయి శర్మ ఆద్వర్యంలో కన్నెస్వాములు అయ్యప్ప విగ్రహానికి అభిషేకాలు చేసారు. పండ్ల రసాలు, పాలు, పెరుగు, గంధం, విబూది, కుంకుమతో పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అయ్యప్ప స్వాములు భజనలు, పాటలతో ఆకట్టుకున్నారు. పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. గురుస్వామి రాందాస్, సారయ్య శ్రీను, శ్రీనివాస్, సాయిల పర్యవేక్షణలో ఈ అభిషేకాలు నిర్వహించారు. ప్రతి ఏడాది సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది.

## ఎస్ఐను సన్మానించిన షరీఫ్‌పాషా

**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 2**



కారేపల్లి ఎస్ఐగా పదవీబాద్యతలు చేపట్టిన పి రామారావును బుదవారం జాతీయ మానవ హక్కుల సంఘ ఖమ్మం జిలా అధ్యక్షులు షేక్ షరీఫ్ పాషా శాలువాతో సన్మానించారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానన్నారు. విధి నిర్వహణలో అన్నివర్గాల ప్రజలు సహకరించాలన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా ఆటో డ్రైవర్లు నడుచుకోవాలి



**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 2**

రహదారి మార్గాలపై నిత్యం ప్రజలను చేరవేసే ఆటో డ్రైవర్లు నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని కారేపల్లి ఎస్ఐ పి రామారావు అన్నారు. కారేపలి పోలీస్‌స్టేషన్‌లో బుదవారం ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆటోలు రహదారులపై రాకపోకలు కొనసాగిస్తున్న క్రమంలో రహదారుల మధ్యలో నిలపరాదన్నారు. ట్రాపిక్ నిబందనలను ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. నిబంధనలను అతిక్రమిస్తే జరిమానాలు, కేసులు తప్పవన్నారు. తప్పనిసరిగా ఆటో డ్రైవర్లు లైసెన్సు పొంది ఉండాలని ఎటి ట పరిస్తితుల్లో పరిమితికి మించి ప్రయాణీకులను తరలించవద్దని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఆటోలను సీజ్‌చేయడంతోపాటు జరిమానాలు విధిస్తామన్నారు. అదేవిధంగా ఆటోలలో రేషన్ బియ్యాన్ని తరలించవద్దని తెలిపారు. పోలీసుల సూచనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు తమ వంతు సహకారం అందివ్వాలన్నారు.

## తల్లాడలో కాయ్ రాజా కాయ్

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 2*

మునుగోడు ఎన్నిక గురువారం జరుగుతుండగా కౌంటింగ్‌కు ముందే నాయకులు కాయ్ రాజా కాయ్ అంటూ పందాలు కాస్తున్నారు. ప్రదానంగా తెరాస, బిజెపిల మధ్య పోటీ ఉంటుందని కొందరు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని మరికొందరు బెట్టింగ్‌ల మాదిరిగా పందాలు కాస్తున్నారు.

## సబ్‌సెంటర్ పనితీరును పరిశీలించిన సర్పంచ్

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

గౌరవరం సబ్‌సెంటర్ పనితీరును స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ సోడి జ్యోతి బుధవారం పరిశీలించారు. గౌరవరం గ్రామంలో ఉన్న సబ్‌సెంటర్‌ను సందర్శించి సబ్‌సెంటర్‌లో ప్రజలకు అందుతున్న వైద్యసేవల గురించి స్థానిక ఏఎన్ఎంను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గర్భవతులు, బాలింతలకు మెరుగైన వైద్యం అందించాలని, ఏజెన్సీలోకి ప్రజలకు వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించకఊడదని వైద్యసిబ్బందికి సూచించారు. అనంతరం పైడాకుల మడుగు గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గ్రామపంచాయతీ తరుపున సీలింగ్ ఫ్యాన్‌ను అందించి తరగతి గదిలో బిగించేందుకు ఏర్పాట్లు చేశారు.

## బృహత్ ప్రకృతి వనాల పరిశీలన



*కల్లూరు, నవంబర్ 02, ప్రభాతవార్త*

మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామంలో గల పల్లె ప్రకృతి వనం, బృహత్ ప్రకృతి వనంలను బుధవారం పరిశీలించారు. స్థానిక సిబ్బందికి ప్రకృతి వనాలపై సలహాలు, సూచనలు చేశారు. మొక్కలు ఎండిపోకుండా నిబంధన ప్రకారం నీరు పోయాలని సంరక్షకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.




## ఇంటి పన్నుల లక్ష్యం రూ. 1.20 కోట్లు

*కల్లూరు, నవంబర్ 02, ప్రభాతవార్త*



మండల పరిధిలోని 31 గ్రామపంచాయితీల్లో ఇంటి పన్ను వసూళ్ళ కార్యక్రమంను బుధవారం నుంచి పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది ప్రారంభించినట్లు మండల పంచాయితీ అధికారి వీరస్వామి తెలిపారు. 1 ఏప్రిల్ 2022 నుంచి 31 మార్చి 2023 వరకు ఇంటి పన్ను వసూళ్ళు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో గతంలో 16 పంచాయితీల్లో 100 శాతం పూర్తైనట్లు ఈ సంవత్సరం 31 పంచాయితీలలో నూరు శాతం పూర్తి చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన వివరించారు. ఇప్పటికే కల్లూరు, పేరువంచ, ముచ్చవరం, చిన్నకోరుకొండి, పెద్దకోరుకొండి, చెన్నూరు ఆయా గ్రామాల్లో వసూలు కార్యక్రమం ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బకాయిలు లేకుండా పూర్తిస్థాయిలో ఇంటి పన్నులు వసూళ్ళకు సహకరించాలని కోరారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు శుభవార్త

## -నవంబర్ నుండి డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్

*కొత్తగూడెం, ప్రభాతవార్త :*



సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సౌకర్యార్థం ఈ సంవత్సరం నుండి జీవన్ ప్రమాణ్‌ను డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌గా సమర్పించడం కోసం మార్గం సుగమం చేయబడింది. జూన్ నెలలో జీవన్ ప్రమాణ్ ఆన్ బోర్డింగ్‌కు సంబంధించి పూర్తి స్థాయి ఉత్తర్వులు పొంది జీవన్ ప్రమాణ్ పోర్టల్‌లో సింగరేణి విశ్రాంత ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించే ఎంపికను పొందుపరచడం జరిగింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఈ సంవత్సరం నవంబర్ నుండి విశ్రాంత ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికేట్‌లను తమ సమీపంలోని ఏదేనీ అధీకృత పౌర/ఆధార్ సేవా కేంద్రంలో /బయోమెట్రిక్ ఆధారిత మీ సేవా కేంద్రాలలో / జీవన్ ప్రమాన్‌చే అనుసంధానించబడిన బ్యాంకు బ్రాంచ్‌లు మరియు పోస్ట్ ఆఫీసు కేంద్రాలలో సంప్రదించి తమ వేలిముద్రను బయోమెట్రిక్ పరికరంపై ఉంచడం ద్వారా సమర్పించవచ్చునని జీఎం పర్సనల్ (వెల్ఫేర్) బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అదేవిధంగా యుఐడీఏఐ ఆండ్రాయిడ్ అనువర్తనం (అప్లికేషన్) ఆధార్ ఫేస్ ఆర్‌డీ యాప్, యుమాంగ్ యాప్ ద్వారా విశ్రాంత ఉద్యోగులు మరింత సౌకర్యవంతంగా తమ ఇంటి వద్ద నుండే ఎప్పుడైన లైఫ్ సర్టిఫికేట్ సమర్పించవచ్చునని, దీనిపై వివరాల కోసం హెచ్‌టీటీపీఎస్:జీవన్‌ప్రమాణ్.జీవోవి.ఇన్/ప్యాకేజ్ డాక్యుమెంట్‌డౌన్‌లోడ్/జీవన్‌ప్రమాణ్‌ఫేస్‌యాప్3 .6 ఇన్‌స్టాలేషన్ అనే లింక్ ద్వారా మరింత సమాచారం పొందవచ్చునని తెలియజేశారు. విశ్రాంత ఉద్యోగులు సిఎంపీఎఫ్ పెన్షన్ సిపిఆర్ఎంఎస్ లైఫ్ సర్టిఫికేట్ కోసం జీవన్ ప్రమాణ్ పోర్టల్‌లో ఒకే మాధ్యమం ద్వారా విడివిడిగా ఈ సంవత్సరం నవంబర్ నుండి సమర్పించడానికి సౌకర్యం కల్పించబడుతుందని, మాజీ ఉద్యోగులు ఈ జీవన్ ప్రమాన్‌ను యుమాంగ్ యాప్ ద్వారా కానీ హెచ్‌టీటీపీఎస్://జీవన్‌ప్రమాణ్.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో గాకా ఏదేని అధీకృత సంతకము, మరియు స్టాంప్‌లతో సహా వ్రాతప్రతి లైఫ్ సర్టిఫికేట్‌ను ఏరియా ఏటిబి సెల్‌లలో సమర్పించే వెసులుబాటు మరియు ఈమెయిల్ ద్వారా లైఫ్ సర్టిఫికేట్ స్కాన్ కాపీలను పంపే ఏర్పాటు కూడా మునుపటి లానే అందరికి అందుబాటులో ఉంటుందని లైఫ్ సర్టిఫికేట్ నమూనా సంబందిత ఏరియాల ఈ మెయిల్ ఐడీలను హెచ్‌టీటీపీఎస్://ఎస్‌సీసీఎల్‌మైన్స్.కమ్/ఎస్‌సీసీఎల్‌న్యూ/ఈఎక్స్ ఈఎంపీ.ఏఎన్‌వీ?ఎన్‌ఈ (ఈక్వల్‌టూ) 2811202100 పీడీఎఫ్ ద్వారా పొందవచ్చునని అన్నారు. అలాగే సీపీఆర్ఎంఎస్ లబ్ధిదారులైన విశ్రాంత అధికారులు అన్ని విధాల పూర్తి చేసి అధీకృత సంతకము, స్టాంప్‌లతో సహా ఉన్న వ్రాతప్రతి లైఫ్ సర్టిఫికేట్‌ను మెయిన్ హాస్పిటల్ నందు గల సిపీఆర్ఎంఎస్‌సెల్‌కు ప్రత్యక్షంగా లేదా పోస్ట్ ద్వారా లేదా ఈ మెయిల్ సీపీఆర్ఎంఎస్‌ఈ(అట్‌దరేట్)ఎస్‌సీసీఎల్‌మైన్స్.కమ్‌కు సమర్పించవచ్చునని తెలియజేశారు. ఉద్యోగులు ముఖ్యంగా గమనించాల్సి విషయం సిఆర్ఎంఆర్ఎంఎస్ కోసం భార్యాభర్తలిద్దరూ విడివిడిగా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలని, సిఎంపిఎఫ్, సిపిఆర్ఎంఎస్ కోసం సమర్పించే డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌లు వేరు వేరు అని తెలియజేశారు.

## కల్లూరులో ఉచిత పశు వైద్యశిబిరం



*కల్లూరు, నవంబర్ 02, ప్రభాతవార్త*

కల్లూరు మండలం చైతన్యనగర్‌లో పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కొవ్వారపు విజయరావు బుధవారం ప్రారంభించారు. ఈ పశువైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధి చికిత్స 36, కృత్రిమ గర్భధారణ 4, జనరల్ ట్రీట్మెంట్ 6, 32 దూడలకు నట్టల నివారణ మందు త్రాగించారు. ఈ కార్యక్రమంలో డిఐడిప ఏడి డాక్టర్ కె. కిషోర్, కల్లూరు పశువైద్యాధికారి డాక్టర్ కె. మమత, గోపాలమిత్ర, సూపర్‌వైజర్ టి. వెంకటేశ్వర్లు, హనుమంతరావు, రవికుమార్, అప్పారావు, వెంకటేశ్వర్లు, నయీంపాషా, మాధవి, రైతులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గ అభివృద్ధి కాంతారావుతోనే సాధ్యం

### -కమిటీల ఏర్పాటు కార్యక్రమంలో జెడ్పిటిసీ కామిరెడ్డి శ్రీలత -మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త :*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సొంపల్లి గ్రామంలో జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువకులు కీలకపాత్ర పోషించాలని, నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే రేగా కాంతారావుతోనే సాధ్యమని యువత మొత్తం రేగా కాంతారావు అడుగులో, అడుగు వేసి ముందుకు సాగాలని యువతకు జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత సూచించారు. టీఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల యువజన అధ్యక్షుడు గోనెల నాని అధ్యక్షతన సొంపల్లిలో నిర్వహించన యూత్ కమిటీ సమావేశంలో పినపాక నియోజకవర్గ యూత్ సభ్యులు, మండల యూత్ అబ్జర్వర్ ఇంచార్జ్ హర్ష నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్ రోజుల్లో రాజకీయాల్లో యువకులు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ విఫ్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పినపాక నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని అందరికీ తెలిసేలా గ్రామాల్లో యువత బాధ్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. టీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు వస్తాయన్నారు. టీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే రేగా కాంతారావు తోనే సాధ్యమన్నారు. అనంతరం మండల యూత్ ప్రెసిడెంట్ గొనేల నాని మాట్లాడుతూ.. నియోజకవర్గంలోనే మన మండలం యూత్ రోల్ మోడల్‌గా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నస్కురి సందీప్‌కుమార్, తోకల దుర్గాప్రసాద్, నస్కురి అరవిందస్వామి, పండగ రఘువరన్, గ్రామ మండల యువతతో పాటు, ముఖ్య నాయకులు తోకల సతీష్, గాదె నర్సిరెడ్డి, మందా ప్రసాద్, యువ నాయకులు సుధాకర్, శమకురి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సకల మృతుల సంస్మరణ దినం



*కల్లూరు, నవంబర్ 02, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని కల్లూరు, పెద్దకోరుకొండి, చెన్నూరు, ఎర్రబోయినపల్లి, చిన్నకోరుకొండి, వెంకటాపురం తదితర గ్రామాల పరిధిలోని చర్చిలలో, క్రైస్తవుల సమాధుల స్థలాల్లో, ఆర్‌సిఎం చర్చిలలతో పాటు ఇతర చర్చిలలో బుధవారం మృతుల సంస్మరణ దినం సందర్భంగా క్రైస్తవులు మరణించిన వారి ఆత్మల కోసం సంఘస్థులు, కుటుంబాల వారు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో మత గురువులు జోజిబాబు, నరేష్, కన్య స్త్రీలు, ఉపదేశకులు వేము రాంబాబు, సర్వేశ్వరరావు, ఇశ్రాయేలు, సంఘ పెద్దలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## అమరవీరుల బాటలో పయనిద్దాం

*నేలకొండపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త:*

దేశ విముక్తి కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల బాటలో పయనించాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య, ఐఎఫ్టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి లోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు పగిడికత్తుల వెంకటేశ్వర్లు, పి.వెంకటేష్ , గూడెల్లి సత్తి, సాలయ్య, లచ్చయ్య, రాంబాబు, రాజశేఖర్, గూడెల్లి లక్ష్మి, కుమారి,




గూడెల్లి రాము, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.




## న్యూడెమోక్రసీ బహిరంగ సభను జయప్రదం చేయండి

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :*

ఈ నెల 1 నుండి 9వ తేదీ వరకు న్యూడెమోక్రసీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అమరవీరుల సంస్మరణ సదస్సులను నిర్వహించాలని పిలుపులో భాగంగా మండల పరిధిలోని దమ్మాయిగూడెంలో 5వ తేదీన జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ చేసి జరిగిన కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలమే అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో మంది ప్రాణాలర్పించి తెలంగాన సాయుధ పోరాటంలో భూస్వాముల పెట్టుబడిదారీ వ్యవస్థకి వ్యతిరేకంగా పోరాడి 100ల ఎకరాలు భూమి పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే ఉందని అన్నారు. దమ్మాయిగూడెం గ్రామంలో ఉన్నం నాగేశ్వరరావు పెత్తందారీ స్వభావానికి వ్యతిరేకంగా నిర్మించినటువంటి సీపీఐ (ఎంఎల్)



న్యూడెమోక్రసీ పార్టీలో పనిచేస్తూ ఉన్నం పిచ్చమ్మ పోరాటంలో కీలకపాత్ర పోషించారని, అదే విధంగా మద్దినేని సీతయ్య, ఏలూరు సీతారామయ్య, ఆళ్ళ అంబరీష్ లాంటి ఎంతో మంది అమరవీరులు పెత్తందారి విధానానికి వ్యతిరేకంగా పోరాడి పెత్తందరాఇ స్వభావాన్ని అంతమొందించే వరకు పోరాటాలు నిర్వహించారని, వారి ఆశయ సాధనలో వారిని స్మరించుకుంటూ ఈ నెల ఏ5న దమ్మాయిగూడెం గ్రామంలో సంస్మరణ బహిరంగ సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి గాదె రామదాసు, మండల నాయకులు ఎస్కె సుభాష్, ఎస్కె షబ్బీర్, కొమరయ్య, గోకినపల్లి రమేష్, మాగి రామ్మూర్తి, మాగి లక్ష్మమణన, రాకేష్, సర్దార్ షేక్, ఇమామ్, మీరా, హుస్సెన్, సైదా, లాలు, అరుణ, రాములమ్మ,నాగమణి, యాకూబ్ పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంచాలి



*నేలకొండపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త:*

విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంచాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి (డిఐఇవో) రవిబాబు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా భోదనా సిబ్బందితో జరిగిన సమావేశంలో డిఐఇవో రవిబాబు మాట్లాడుతూ అధ్యాపకులు భోదనలో తీసుకోవలసిన మెళుకువలను ఆయన వివరించారు. కళాశాలకు రాని విద్యార్థులు కళాశాలకు వచ్చే విధంగా అధ్యాపకులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. అనంతరం ప్రభుత్వ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి రవిబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువుల గురించి, కేరీర్ డవలప్మెంట్ గురించి ఆయన వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్పాల్ ఎస్.ఎస్. ఎన్.శాస్త్రీ, అధ్యాపకులు సత్యనారాయణరెడ్డి, అమోస్, గురవయ్య, భరత్, రమాదేవి, సూర్యప్రకాష్, ప్రమోద్, భాస ్కర్, శివ, రవి, బాలకృష్ణ, అరుణ, నాగశ్రీ, కళ్యాణి, తిలక్, లక్ష్మయ్య, హేన, పాషా, వెంకటనారాయణ, రాఘవమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌కార్డు దారులు రేషన్ బియ్యం అమ్మితే రేషన్‌కార్డు రద్దు చేస్తాం

### -ప్రతి రేషన్ డీలర్ సమయ పాలన పాటించాలి

*కొత్తగూడెం, ప్రభాతవార్త :*

కలెక్టర్ (పౌరసరఫరాల శాఖ) బుధవారం సాయంత్రం భద్రాద్రికొత్తగూడెం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, డిప్యూటీ తహసిల్దార్ సివిల్‌సప్లై అధికారులు, కార్యాలయ సిబ్బంది, జిల్లా మేనేజర్ పౌరసఫరాల సంస్థ, జిల్లా జీసీసీ మేనేజర్, జిల్లా ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జ్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జ్‌లు రికార్డుల నుండి వచ్చిన బియ్యం వివరాలు, పంపిణీ చేసిన బియ్య వివరాలు, బ్యాలెన్స్ వివరాలు, ఏ రోజుకు ఆ రోజు రికార్డు నందు నమోదు చేయాలని ఆదేశించార. అదేవిధంగా భద్రాద్రి జిల్లా నందు 2,93,605 మంది లబ్దిదారులకు 88,666.15 క్వింటాల రేషన్ బియ్యం 442 రేషన్ షాపులకు నవంబర్ 2022 నెలకు ఉచితంగా పంపిణీ చేయుటకు సిద్ధంగా ఉన్నాయని, ప్రతి వ్యక్తికి 10 కిలోల చొప్పున పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతి కార్డుదారులు తనకు కేటాయించిన రేషన్ బియ్యం తినడానికి మాత్రమే ఉపయోగించుకోవాలని, రేషన్ బియ్యం అమ్మితే రేషన్‌కార్డు రద్దు చేయడంతో పాటు ప్రభుత్వం నుండి రావాల్సిన ప్రయోజనాలను నిలుపుదల చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రేషన్ డీలర్లు ప్రతి కార్డుదారుడికి రేషన్ బియ్యం పంపిణీ చేయాలని, అదేవిధంగా ప్రతి రేషన్ డీలర్ సమయపాలన పాటించాలని, లేనిచో వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఆర్టీసి బస్టాండ్ పున:ప్రారంభించాలని ధర్నా

*నేలకొండపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త:*



నేలకొండపలి ్లలోని ఆర్టిసి బస్టాండ్‌ను తిరిగి పున:ప్రారంభించాలని, కార్గో సేవలు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తూ ఆర్టీఐ సభ్యుడు పసుమర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఆటో యూనియన్ కార్మికులు, ప్రయాణీకులు బుధవారం స్దానిక ఆర్టీసి బస్టాండ్ ముందు ప్లేకార్డులు చేతబట్టి ధర్నా ఆంధోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనకపూడి రవికుమార్, సురేష్ , రామదాసు, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు వేల మంది భక్తులకు అన్నదానం

*నేలకొండపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త:*



నేలకొండపలి ్ల గ్రామంలోని సింగారెడ్డి పాలెం ప్రభుత్వ పాఠశాల వద్ద గల శ్రీఏకవీరస్వామి దేవాలయం ఏడవ వార్షికోత్స వంను పురస్కరించుకుని బుధవారం ఆదేవాలయంలో భక్తులు పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం, 2వేల మంది భక్తులకు శ్రీఏకవీరస్వామి దేవాలయం కమిటి సభ్యులు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి

### ఎమ్మెల్యే రాములు నాయక్

*జూలూరుపాడు ప్రభాతవార్త:*

నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా నిరంతరం కృషి చేస్తానని వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు అన్నారు. బుధవారం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని 31 మందికి రూ.31 లక్షల కళ్యాణ లక్ష్మి చెక్కులు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు, ఇంటరి మహిళలకు ప్రతి నెల ఫెంఛన్లు అందజేస్తూ



ప్రభుత్వం వారికి ఆసరాగా నిలుస్తున్నదని ఆయన పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన రైతుబంధు, రైతు బీమా పథకాలు రైతులకు ఆసరాగా నిలుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లోధర్ విల్సన్, ఎంపీడీవో తాళ్లూరి రవి, ఎంపీపీ లావుడియా సోనీ, వైస్ ఎంపీపీ గాదే నిర్మల, సహకార సంఘం చైర్మన్ వెంకట్ రెడ్డి, ఎంపీటీసీలు పెండ్యాల రాజేశఖర, దుద్దుకూరి మధుసూదన్ రావు, సతీష్ కుమార్, ఎదలపల్లి వీరభద్రం, సర్పంచులు గుండె పిన్ని విజయ, బానోతు పద్మ, పార్టీ అధ్యక్షుడు చౌడవరం నరసింహారావు, రామిశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దుండగులను కఠినంగా శిక్షించాలి

*నేలకొండపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త:*

గద్వాల జోగులాంబ జిల్లా ధరూర్ మండలంలోని దేవులపలి ్ల గ్రామంలో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంను ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటి నాయకుడు వంగూరి ఆనందరావుమాదిగ డిమాండ్ చేసారు. అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగుల చర్యలకు నిరసనగా బుధవారం నేలకొండపల్లి లోని పిఎస్ఆ్సర్ సెంటర్ నందు ఎమ్మార్పీఎస్, మహజన సోషలిస్ట్ పార్టీల ఆధ్వర్యంలో నాయకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, మహజన సోషలిస్ట్ పార్టీల నాయకులు పొట్టపింజర బాలస్వామి, తోళ్ళ సురేష్, కనకపూడి రవికుమార్, వంగూరి వెంకటేశ్వర్లు, లక్ష్మి, మరియమ్మ, మాణిక్యం, పగిడికత్తుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ సర్వేను వేగవంతం చేయాలి

*బయ్యారం, ప్రభాతవార్త :*

ప్రభుత్వం గత కొద్దిరోజులుగా ఎజెన్సీ ప్రాంతంలోని పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులనుండిదరఖాస్తులు స్వీకరించిన విషయం విదితమే. ప్రభుత్వానికి దరఖాస్తులు చేసుకున్న రైతుల పోడు భూముల సర్వేనుకొనసాగిస్తున్నారు. బుధవారం మండలంలోని గురిమళ్లలో ఆర్ఓఎఫ్ఆర్ సర్వే కొనసాగుతుండగా అక్కడికి అడిషనల్‌కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ సర్వేను పరిశీలించి దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతు భూమిని సర్వే చేయాలనిఅదే విధంగా వేగవంతం చేయాలని ఆదేశించారు.

అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ వెంట బయ్యారం తహశీల్దార్,రమేష్ ఎంపిడిఓ చలపతిరావు, పంచాయతీకార్యదర్శి కేలోత్ రవి, ఎఫ్ఆర్సి కమిటీ సభ్యులున్నారు.